నవతెలంగాణ
1
మెదక్
బుధవారం | 10 జనవరి 2024 | www.navatelangana.com

జాతీయస్థాయిలో రాణించాలి



నవతెలంగాణ తూప్రాన్ రూరల్
మనోహరాబాద్

ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జనగామ పట్టణంలోని పింగ్లన్ హై స్కూల్ మైదానంలో జరుగనున్న 20వ సౌత్ జోన్ సీనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్‌లో తెలంగాణ జట్టు విజయం సాధించాలని తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె శోభన్‌బాబు పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 4 నుంచి జరుగుతున్న పురుషుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగాగా విచ్చేసి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ శిబిరంలో 23మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర జట్టు కోచ్ సాదిక్ అలీ పర్యవేక్షణలో శిక్షణ శిబిరం నిర్వహించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16మందిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ అజయ్ కుమార్ గౌడ్,ప్రధాన కార్య దర్శి శ్యామ్ సుందర్ శర్మకోశాధికారి గోవర్ధన్ గౌడ్ ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ గౌడ్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



నవతెలంగాణ -వెల్దుర్తి

ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయాలని సెకండరీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరివేద మైపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సర్వీస్ పర్సనల్ నియమించాలన్నారు. పదోన్నతులు బదిలీలు పూర్తిచేసి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్నారు. 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు 13 జిల్లాల ఎస్‌జీటీ స్పౌజ్ బదిలీలు చేపట్టాలన్నారు.

చెట్ల గౌరారంలో పర్యటించిన జడ్పీ చైర్పర్సన్



నవతెలంగాణ తూప్రాన్ రూరల్
మనోహరాబాద్

గ్రామంలో నెలకొన్న పరిస్థితులను గమనించిన జెడ్పీ చర్పర్సన్ వెంటనే అభివృద్ధి పనులకు రూ.15 లక్షలు మంజూరు చేయనున్నట్టు చైర్పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెట్లగౌరారం గ్రామంలో జెడ్పీచైర్పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ పర్యటించారు. గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ పాదచారులకు, వాహనదా రులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని చైర్పర్సన్ గమనించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ మధు, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, సర్పంచ్ నర్సయ్య, సుధాకర్, మహేంధర్‌గౌడ్, మహబూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 ట్రాక్టర్ల ఇసుక నిల్వ సీజ్



నవతెలంగాణ - మెదక్

అక్రమంగా నిల్వ చేసిన 20 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు సీజ్ చేసిన సంఘటన మెదక్ పట్టణంలోని దుర్గా కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా కేంద్రంలోని పుష్పల వాగు నుంచి అనుమతులు లేకుండా నిత్యం ఇసుక రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో దుర్గాకాలనీ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ల ఇసుకను పట్టణ సీఐ వెంకటేశం, తహశీల్దార్ శ్రీనివాస్ గుర్తించారు. తనిఖీలో పోలీసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు దోహదం



నవతెలంగాణ-సంగారెడ్డి

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ప్రత్యక్షంగా వీక్షించారు. వారు చెప్పిన వివరణలను ఓపిగ్గా విన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని ప్రేరేపించినప్పుడు వారి ఆలోచనలకు పదునుపెట్టి కొత్త ఆవిష్కరణలను రూపొందించేదుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన మంచి అవకాశమన్నారు. ప్రయోగాత్మక విజయాలు సాధించడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి వైజ్ఞానిక వేదిక, సైన్స్ ఫేయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డియస్పి రమేష్ కుమార్, యస్.బి ఇన్స్పెక్టర్ శివలింగం, విజయ్ కృష్ణ ఉన్నారు.


సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



నవ తెలంగాణ గజ్వేల్

బిల్కిస్ భానో కేసులో 11 మంది దోషుల శిక్ష కాలాన్ని తగ్గిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న చట్ట విరుద్ధమైన నిర్ణయాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్లస్వామి అన్నారు. మంగళవారం ఇంటిలో ఆయన మాట్లాడుతూ 2002 సంవత్సరంలో గుజరాత్‌లో జరిగిన మారణ హెూమం సమయంలో గర్భవతి బిల్కిస్ భానోపై, ఆమె కుటుంబ సభ్యులపై సామూహిక లైంగిక దాడికి పాల్పడడం.. 14 మందిని హత్య చేసిన కేసులో యావజ్జీవ శిక్ష పడిన 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదిస్తూ శిక్ష కాలాన్ని తగ్గించి ముందస్తుగానే విడుదల చేసిందన్నారు. జైలు శిక్ష పూర్తి కాకుండానే 14 ఏళ్లకే దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు ఖండించినట్లు ఆయన గుర్తు చేశారు. వారి విడుదలను బిల్కిస్ భానో సుప్రీంకోర్టులో సవాలు చేయడం తో క్షమాభిక్షను రద్దు చేస్తూ వారిని రెండు వారాల్లో జైలుకు వెళ్లి లొంగిపోవాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించడంతో న్యాయం గెలిచి మహిళ లోకం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. అధికార బలంతో నేరస్తులు తప్పించుకోలేరని ఈ తీర్పుతో రుజువైందన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు



ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు
నవతెలంగాణ-బెజ్జంకి

డివైడర్‌ను కారు ఢీకొని ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై మంగళవారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం... జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపుర ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. బెజ్జంకి క్రాసింగ్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పక్కన ఉన్న డివైడర్‌ను కారు ఢీకొట్టింది. ప్రమాదంలో మహమ్మద్ అ స్లాం(29) అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. బా ధితులను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఏఎస్ఐ శంకర్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



నవతెలంగాణ - ఝరాసంగం


పోలీస్ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, స్థానికంగా ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలోని శిథిలావస్థలో ఉన్న సిబ్బంది క్వార్టర్స్, రికార్డులను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. డీఎస్పీ రఘు, రూరల్ సీఐ వెంకటేశం, ఎస్సై రాజేందర్ రెడ్డి, ఎస్సై - 2 కిష్టయ్య తదితరులున్నారు.

మల్లన్న ఆలయంలో అంతర్గత బదిలీలు

నవతెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న దేవాలయంలో ఇటీవల స్వామి వారి కల్యాణం సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆలయ ఉద్యోగుల అంతర్గత బదిలీలు చేయడంతో పాటు పట్ల నిర్లక్ష్యం వహించిన చెత్త సేకరణ ట్రాక్టర్ డ్రైవర్‌కు మెమో జారీ చేసినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ పరిసరాలలో సేకరించిన చెత్త ట్రాక్టర్ ను డంపింగ్ యార్డ్ కు తరలించకుండా మంత్రులు బస చేసిన గెస్ట్ హౌస్ అవరణలో వదిలి వెళ్ళిపోయాడని సంబంధిత అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈవిషయమై ఆలయ అధికారులు మంగళవారం ట్రాక్టర్ డ్రైవర్ తిరుపతికి మెమో జారీ చేశారు. కాగా ఆలయ ఉద్యోగులు కె.శ్రీనివాస్ రెడ్డికి అన్నదాన సత్రంతో పాటు జాతర సమయంలో అన్నదాన నిర్వహణ బాధ్యతలు. ఎం వెంకటాచారికి ప్రసాద తయారీ విభాగం, సందీప్ కు గదుల విచారణ, బత్తిని నవీన్ కుమార్ కు సానిటేషన్ విభాగాన్ని కేటాయించారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గీతా స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ తూప్రాన్ రూరల్
మనోహరాబాద్

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థి నరాల లోహిత్ యాదవ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్.వెంకట కృష్ణారావు తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ లో ఈ నెల 10 వ తేదీన జరిగే సాఫ్ట్ బాల్ అండర్ - 17 బాలుర విభాగంలో పాల్గొననున్నట్లు తెలిపారు. కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్ మరియు మున్సిపల్ చైర్మన్ బి.రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ కె.నారాయణ గుప్త పి.ఇ.టిలు శైలెందర్ మరియు కరుణాకర్ అభినందించారు.

గత ప్రభుత్వ పథకాలను కొనసాగించాలి

- జెడ్పీ సమావేశంలో తీర్మానం
- సభా అధ్యక్షులు జెడ్పీ చైర్మనా? ఎమ్మెల్యేనా?: జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి
- ప్రొటోకాల్ కోసం నీటి విడుదలను ఆపొద్దు: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి
- సభా మర్యాదను కాపాడుకుందాం.. కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం : జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ
- రసవత్తరంగా సిద్దిపేట జెడ్పీ సర్వసభ్య సమావేశం







నవ తెలంగాణ - సిద్దిపేట

'జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో ఉన్న నీటిని ప్రజల అవసరాల కోసం పంపిణీ చేయాలి. గొర్రెల పంపిణీ, దళిత బంధు, బీసీ సంక్షేమం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలి' అని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు. జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ అధ్యక్షతన మంగళవారం విపంచి కళానిలయంలో సిద్దిపేట జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జెడ్పీటీసీలు మాట్లాడుతూ గత ప్రభుత్వ పథకాలను కొనసాగించాలని, ఎన్నికల ముందు వివిధ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు ఆ పథకాలను అందించాలని కోరుతూ ప్రస్తుత ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. దుబ్బాక జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రాజెక్టులలో ఉన్న నీటిని రైతులకు వదలాలని, రైతుబంధును ఇప్పించాలని కోరారు. మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో ఫిబ్రవరి వరకు కూడా రైతుబంధు వేయలేదు. కాళేశ్వరం కృంగిపోయి నీరు ఎత్తిపోతల జరగడం లేదు. 12 గంటలే రైతులకు విద్యుత్ అందించారు. ఇన్పుట్ సబ్సిడీని ఇవ్వలేదు. రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పులే మిగిల్చారు' అని అన్నారు. రాయపోలు జెడ్పీటీసీ యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల ప్రకారం డిసెంబర్ 9 తర్వాత ఎందుకు అమలు చేయడం లేదని ఆరోపించారు. బెజ్జంకి జెడ్పీటీసీ కవిత మాట్లాడుతూ తోటపల్లి, లద్ద బండ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది రైతులు తమ భూములు కోల్పోయారని, వారికి ఇప్పటివరకు డబ్బులు రాలేదని, ఏడు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి న్యాయం చేయాలని కోరారు. తమకు మంజూరైన గురుకుల స్కూలు హుస్నాబాద్‌లో నడుస్తుందని, దానిని బేగంపేటకు తరలించాలని కోరారు. గజ్వేల్ జెడ్పీటీసీ మల్లేశం మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలన్నారు. సిద్దిపేట - గజ్వేల్ మూలవాగుపై చిన్న కల్వర్టు ఉందని, దాన్ని పునర్నిర్మానం చేయాలని కోరారు. జగదేవ్పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 2011 - 12 లో ప్రాణహిత చేవెళ్ల ద్వారా కాలువలు తవ్వారని, ఇప్పటివరకు నీరు రాలేదన్నారు. నీటిని తెప్పించాలని కోరారు. కొమురవెల్లి జెడ్పీటీసీ సిద్దప్ప మాట్లాడుతూ మల్లన్న చెరువును సుందరీకరణ చేయాలని కోరారు. హుస్నాబాద్ జెడ్పీటీసీ రాజురెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. వర్గల్ జెడ్పీటీసీ బాలు యాదవ్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలని కోరారు. మద్దూర్ జెడ్పీటీసీ గిరికొండల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పీఏసీఎస్‌లో రూ.8 కోట్ల అవినీతి జరిగినప్పటికీ అక్కడి నాయకులకు, అధికారులకు ఎలాంటి శిక్ష వేయలేదని, రైస్ మిల్లులలో ధాన్యం లేకున్నా అధికారులు తనిఖీలు చేయకుండా లంచాలు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారని అన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తన ఉన్నాయన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్ష ఏజెన్సీ వారు గతంలో తప్పు చేస్తున్నారని పట్టించినప్పటికీ మళ్లీ తిరిగి వారికి ఎందుకు కాంట్రాక్టు అప్పగించారని ప్రశ్నించారు. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చే వారిని, అధికారులు మంత్రికి సమాచారం అందించడంలో, గౌరవించడంలో లోటు జరగడంతో ఆయన రాలేదని అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ మాట్లాడుతూ మంత్రి సూచన మేరకే సమావేశ స్థలాన్ని కూడా మార్చడం జరిగిందని అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు తొగుట, మిరుదొడ్డి మండలాలలో అవగాహన కల్పించాలన్నారు. దుబ్బాకలో నిర్మాణమైన కేసీఆర్ స్కూల్‌లో ఇంకా 20 నుండి 30 వరకు రూములు ఖాళీ ఉన్నాయని, దుబ్బాక పట్టణంలోనే అన్ని ప్రభుత్వ పాఠశాలలను అక్కడికి తరలించాలని, స్కావెంజర్లను నియమించాలని కోరారు. దుబ్బాకకు మంజూరైన వైద్యులను వెంటనే భర్తీ చేయించాలని కోరారు. గొర్రెల పంపిణీ జరిగేటట్టు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని సూచించారు. జిల్లాలోని ప్రాజెక్టులలో ఉన్న నీటిని కాలువల ద్వారా చెరువుల్లో నింపాలని అధికారులను కోరుతుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చి నీటిని విడుదల చేస్తారని చెబుతున్నారని, ప్రొటోకాల్ కోసం రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడే చుక్కలను చూపిస్తోందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను కొనసాగించే విధంగా ప్రస్తుత ప్రభుత్వానికి అధికారులు తమ నివేదికల ద్వారా తెలియజేయాలని కోరారు. గృహలక్ష్మి పథకానికి ఎంపికైన అర్హులను ఇప్పుడు ముందుగా వారికి లబ్ధి చేయాలని కోరారు.

అధ్యక్షులు జెడ్పీ చైర్మనా..? ఎమ్మెల్యేనా..?

సమావేశంలో వివిధ అంశాలపై జెడ్పీటీసీలు మాట్లాడుతుండగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కలుగజేసుకుని పలుమార్లు కూర్చోమనడంతో మద్దూరు జెడ్పీటీసీ గిరికొండల్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. మీరు ఎమ్మెల్యేగా ఉండి ఏ విధంగా కూర్చోమంటారు? జెడ్పీ చైర్మన్ ఉన్నారు కదా? అని అనగానే బీఆర్ఎస్ జెడ్పీటీసీలు ఒక్కసారిగా అతని మాటలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కొంత సేపు వాగ్వాదం జరిగింది. మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు. జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ సభామర్యాదను అందరం కాపాడుకుందామని, కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

అంతా తానై.. చూస్తూ ఉండిపోయి

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాలకు జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షత వహిస్తుంటారు. అధికారులతో, సభ్యులతో మాట్లాడించడం, మైకులు ఇప్పించడం అధ్యక్షుల నిర్ణయంతో జరుగుతుంది. దుబ్బాక ఎమ్మెల్యే అధికారులను స్టేజి మీదకి పిలవడం, సభ్యులను కూర్చో మనడంతో సమావేశం అంతా తానై జరిపించినట్టుగా కనబడింది. జెడ్పీ చైర్ పర్సన్ చూస్తూ ఉండిపోయినట్టుగా అనిపించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేయాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి
నవ తెలంగాణ సిద్దిపట కలెక్టరేట్



ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజాపాలన దరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగి సాగుపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహన్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేయాలన్నారు. కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా చూడాలన్నారు. డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెండింగ్లోనే ఉండిపోయిందన్నా రు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. రోజూ కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా బియ్యం నిల్వలను చేరవేయడం సాధ్యం కాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లులను అధికారులు నిరంతరం సందర్శిస్తూ, పూర్తి స్థాయిలో మిల్లింగ్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టించినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డిసిఎస్ఓ తనూజా, డిఎం సివిల్ సప్లై హరీష్ పాల్గొన్నారు.

ఉన్నత విద్య భవిష్యత్తు కోసం దృష్టి సారించాలి

సదస్సుకు హాజరైన బెల్జియం మాజీ ప్రధాని వైవ్స్ లెటర్మ్
నవతెలంగాణ మునిపల్లి



ఉన్నత విద్య భవిష్యత్తు కోసం దృష్టి సారించాలని బెల్జియం మాజీ ప్రధాని వైవ్స్ లెటర్మ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో గల వోక్సెన్ యూనివర్సిటీలో మంగళవారం 'ఉన్నత విద్య భవిష్యత్ కోసం భారతదేశం, యూరోపియన్ యూనియన్ వ్యూహాత్మక భాగస్వామ్యం' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బెల్జియం మాజీ ప్రధాని వైవ్స్ లెటర్మ్ హాజరయ్యారు. ముందుగా మాజీ ప్రధాని వైవ్స్ లెటర్మ్ ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యూనివర్సిటీ యాజమాన్యం ప్రముఖులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా బెల్జియం మాజీ ప్రధాని వైవ్స్ లెటర్మ్ మాట్లాడుతూ ఉన్నత విద్య పరిశోధన, ప్రపంచ భాగస్వామ్యాల అభివృద్ధికి దోహదపడే అర్థవంతమైన సంభాషణలను అందించడంలో వోక్సెన్ విశ్వవిద్యాలయం అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. ఈయు, ఇండియ, యుఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలన్నారు. ఉన్నత విద్య భవిష్యత్తు కోసం ఇండియా, యూరోపియన్ల వ్యూహాత్మక భాగస్వామ్యంపై దృష్టి సారించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఉన్నత విద్య, వ్యాపార రంగాల నుంచి కీలకమైన వాటాదారుల మధ్య బహిరంగ, నిర్మాణాత్మక సంభాషణను పెంపొందించడానికి వోక్సెన్ యూనివర్సిటీ వేదిక ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషమన్నారు. భౌగోళిక రాజకీయపరంగా తమ సహకారాన్ని మరింతగా పెంచుకోవాలన్నారు. కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్వేచ్ఛా వాణిజ్యం, పెట్టుబడి రక్షణ, భౌగోళిక రాజకీయ సమస్యలపై ఒప్పందాన్ని పునఃప్రారంభించాలన్నారు. అనంతరం వోక్సెన్ యూనివర్సిటీ సీఈఓ విశాల్ ఖుర్మా మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు, సాంకేతికతలతో ప్రపంచం వేగంగా రూపాంతరం చెందుతుందన్నారు. వోక్స్‌సెన్‌లో విద్యార్థులకు, పరిశ్రమ బహిర్గతం కోసం మార్గాలు, హై-టెక్ ల్యాబ్‌లు, డీప్‌లీ ద్వారా ప్రాక్టికల్ లెర్నింగ్‌ను అందిస్తామన్నారు. సదస్సులో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కో-చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్, బెల్జియం గౌరవ కాన్సుల్ జనరల్ జీవి ప్రసాద్, ఏఐసీటీఈ మాజీ ఛైర్మన్ డాక్టర్ శంకర్ ఎస్. మంథా, ఏఐసీటీఈ మాజీ ఛైర్మన్ డా. సుమన్, కె. ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

రసాభసాగా మత్స్య సహకార సంఘం సర్వసభ్య సమావేశం

అడాక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా రామకిష్టయ్య
నవతెలంగాణ - మెదక్



నూతన జిల్లా మత్స్య సహకార సంఘం రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం రసాభసాగా కొనసాగింది. మండలాలవారీగా కూర్చొని సభ్యులు ఓ అభిప్రాయానికి రావడంతో వివాదం సద్దుమణిగింది. మంగళవారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్‌లో జిల్లా మత్స్యశాఖ ఏడీ నర్సింహరావ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజన తరువాత జిల్లా మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలు నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.మెదక్ జిల్లా మత్స్య సహకార సంఘానికి రిజిస్ట్రేషన్ చేయడం కోసం సమావేశంలో అడాక్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. అయితే ఇందుకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాలోని అన్ని మండలాల సభ్యులకు వివరించకుండా కొందరి అభిప్రాయం మేరకు కమిటీని ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభించడంతో పలువురు సభ్యులు వ్యతిరేకించారు. సమావేశం ఏర్పాటు, కమిటీ ఎన్నిక పట్ల పూర్తిస్థాయి సమాచారం తెలియాలని పట్టుపట్టారు. దీంతో సంబంధిత అధికారి జోక్యం చేసుకొని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల వారీగా సభ్యులు కూర్చొని డైరెక్టర్ల ఎంపిక విషయంలో ఓ నిర్ణయానికి రావాలని తెలియజేశారు. దీంతో మండలాలవారీగా సభ్యులు చర్చించుకొని తమ నిర్ణయాన్ని ప్రకటించడంతో గందరగోళానికి తెరపడింది.

అడాక్ కమిటీ ప్రమోటర్ గా రామకిష్టయ్య

మెదక్ జిల్లా మత్స్య సహకార సంఘం నూతన అడాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో చీఫ్ ప్రమోటర్ తో పాటు 10 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. నూతన హడాక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా రామకిష్టయ్యను, డైరెక్టర్లుగా పెంటయ్య, కృష్ణ, దుర్గేశ్, భాగయ్య, స్వామి, దేవేందర్, నర్సింలు, శ్రీనివాస్, భవానీ అంజయ్య, బాగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన చీఫ్ ప్రమోటర్‌గా ఎన్నుకోబడిన రామ కిష్టయ్యను శాలువాలతో సన్మానించారు.

కేవలం తాత్కాలిక కమిటీ మాత్రమే

కొత్త జిల్లాల్లో నూతన మత్స్య సహకార సంఘాల రిజిస్ట్రేషన్ ఏర్పాటు కోసం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని మత్స్య శాఖ ఏడీ నర్సింహరావు తెలిపారు. ఇందుకోసం తొలుత అడాక్ కమిటీని నియమించి, ఆ తరువాత జిల్లా కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక కమిటీని మాత్రమే నియమించడం జరిగిందని, ఇది మూడు నెలలు మాత్రమే ఉంటుందన్నారు. జిల్లాలో 280 సహకార సంఘాలు ఉన్నాయని, అందులో 90 మాత్రమే ఎన్నికలు జరిగాయన్నారు. పాత రిజిస్ట్రేషన్ ను క్యాన్సల్ చేసి కొత్త రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుందను, మూడు నెలల తరువాత అన్ని సొసైటీలకు ఎన్నికలు పెడతామన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన తరువాత ఓటరు జాబితా సిద్ధం చేసి స్టేట్ కో ఆపరేటివ్ ఎలక్షన్ కమిషన్ కు సిఫారసు చేసి ఎన్నికలు జరిపిస్తామని తెలిపారు. అప్పుడు కొత్త బాడీని ఎన్నుకోవడం జరుగుతుందని, అప్పటి వరకు ఎలాంటి సభలు, సమావేశాలు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బండి గోపాలకృష్ణ, రాజన్న, అక్షయ్, గున్నాల నర్సింలు, సత్తయ్య, సిద్దిరాములు, బండ నరేందర్, అల్లుడు జగన్, భీమరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం కీజర్ యాఫాయ్

రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి బి సంగప్ప
నవతెలంగాణ జహీరాబాద్



భిన్నత్వంలో ఏకత్వంగా వ్యవహరిస్తూ కీజర్ యాఫాయ్ తనకంటూ ముద్ర వేసుకొంటున్నారని రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి బి.సంగప్ప అన్నారు. మంగళవారం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నేడు రాష్ట్రం, దేశంలో వివిధ వర్గాల పేరు మీద విభజన జరుగుతున్న సమయంలో తన సొంత డబ్బులు ఖర్చు చేసి టోర్నమెంట్ ఏర్పాటు చేసి జహీరాబాద్ లాంటి మార్మూల ప్రాంతానికి వివిధ రాష్ట్రాల నుండి క్రికెట్ ఆటగాళ్లను రప్పించి అన్ని వర్గాలవారికి సమాన ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమన్నారు. పట్టణ కేంద్రంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖీజర్ యఫై గోల్డ్ కప్ టోర్నీలో భాగంగా రెండు మ్యాచులు సాగాయి. మొదటి మ్యాచులో టాస్ ముఖ్య అతిథి ప్రవీణ్ జెబి రెస్టారెంట్ అధినేత టాస్ వేసి మూడవ రోజు ఆటలను ప్రారంభించారు. మొదట ఫ్రెండ్ సిసి జహీరాబాద్, కాశ్మీర్ సిసి జట్ల మధ్య జరిగిన పోటీలో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కాశ్మీర్ సిసి, మొదటి బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్ సిసి 20 ఓవర్లలో 213 పరుగులు చేయగా 214 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కాశ్మీర్ సిసి 20 ఓవర్లలో 190 పరుగులు చేయడంతో 23 పరుగుల తేడాతో ఫ్రెండ్స్ సిసి విజయం సాధించింది. శుభం అగర్వాల్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిధులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా అస్లాం ఫారుఖి చేతుల మీదుగా ఇచ్చారు. రెండవ మ్యాచులో టాస్ గెలిచిన జెబి రెస్టారెంట్ శేకపూర్ సిసి ఎంచుకొంటు మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 233 పరుగులు చెయ్యగ 234 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యు ఆర్ వి సిసి హైదరాబాద్ సిసి 14 ఓవర్లలో 78 పరుగులకు అలౌట్ కావడంతో జెబి శేకపూర్ సిసి 155 పరుగులతో ఓటమి పాలైంది. అల్ రౌండర్ గా రాణించిన అశోక్ సింగ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిధి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి బొల్లరి సంగప్ప ముదిరాజ్, నియోజకవర్గ ముదిరాజ్ సంఘం సలహాదారు దత్తత్రి చేతుల మీదుగా ఇచ్చారు.. టోర్నీ అధికార ప్రతినిధి రాములు నేత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా అస్లాం ఫారుఖి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుమలత, సురేందర్ రెడ్డి, ముజఫ్ఫార్, టోర్నీ అధికార ప్రతినిధి సయ్యద్ మహేబూబ్ అలీ, తెలంగాణ వికలాంగ వేదిక అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, అజ్మత్, పాషా, శెట్టి వెంకట్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమకు టికెట్ కేటాయించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాసు మున్సీని చేర్యాల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ 2009, 2014లో వరంగల్ ఎంపీగా పోటీ చేసి తాను స్వల్ప ఓట్లతో ఓటమి చెందానని, రెండు పర్యాయాలు చేర్యాల ఎంపీపీగా పనిచేసి ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు. అనేక ఉద్యమాలలో పాలుపంచుకున్నానని, తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు.

అర్హులకే ఇండ్లు కేటాయించాలి



నవ తెలంగాణ రాయపోల్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించారు. అందులో కొంతమంది అనర్హులు ఇండ్లలో నివాసం ఉంటున్నారు. ఎంపిక చేసిన నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాంసాగర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ అధికారులు గ్రామంలో సర్వే చేసి జాబితా ప్రకటించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి 25 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి నెంబర్లను కేటాయించారు. కొద్దిమంది అనర్హులు జాబితాలో పేరు లేకుండా ఇండ్లలో నివాసం ఉంటున్నారు. జాబితాలో పేరు ఉండి కూడా ఇండ్లు ఖాళీగా లేకపోవడంతో గ్రామంలో అద్దెకు నివాసముంటున్నారు. ఇండ్లు వచ్చినవారు మాకు ఇండ్లు కేటాయించాలని కోరుతున్నారు. మరి కొందరు వారికి కేటాయించిన ఇండ్లలో కాకుండా ఇతరులు కేటాయించిన ఇండ్లలో నివాసం ఉండడంతో తగాదాలు ఏర్పడుతున్నాయి. మాకు కేటాయించిన ఇండ్లలో మీరు ఉంటున్నారంటూ లబ్ధిదారులే గొడవలు పెట్టుకుంటున్నారు. గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కిటికీలు, తలుపులు అమర్చలేదు. విద్యుత్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయకముందే లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించారు.

భారీ హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని భారీ హనుమాన్ విగ్రహానికి రాము గురు స్వామి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంగా రెడ్డి, సదాశివపేట, కొండాపూర్ మండలాల్లో 108 హనుమాన్ విగ్రహాలకు చెందోనోత్సవంతో పాటు భారీ హనువ రాన్ విగ్రహానికి కలరింగ్ చేయించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రవ ంలో సదాశివపేట గురుస్వామి సుధాకర్ గౌడ్, సంగారెడ్డి గురుస్వాములు జయప్రకాష్ కృష్ణమూర్తి, సత్యనారాయణ, విశ్వనాథరావు, పరమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



శబరిమల యాత్రకు అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం అయ్యప్ప భక్త బృందం శబరిమల యాత్రను మంగళవారం ప్రారంభించింది. ఈ మేరకు మంగళవారం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిసర గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే అయ్యప్ప స్వామి సేవ సమాజం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ శివ శంకర్ గురుస్వామి, జ్యోతి స్వరూప సన్నిధానం యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో సుమారు 30 మంది స్వాములు.. శ్రావణ్ గురు స్వామి, శ్రీనివాస్ చారి గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గురుస్వామి,రమణ గురుస్వామి, వావిలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఎంపీ మాణిక్యరావు బృందం, ఎస్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు గడ్డపోతారం శ్రీనివాస్,ఎస్ బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల ఇష్టారాజ్యం

వినియోగదారుల వద్ద నుంచి రూ.20 వసూల్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని రేషన్ డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. పట్టణంలోని శాంతినగర్, గడి, వటన్‌బాగ్, అహ్మద్నగర్లలో.. వినియోగదారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రంతో ముద్రించిన కార్డులను పంపిణీ చేసి ఒక్కొక్కరి వద్ద రూ.20 వసూలు చేస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. కార్డు నెంబర్ చెప్పి వేలు ముద్ర పెడితే చాలు..రేషన్ తీసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించినప్పటికీ డీలర్లు మాత్రం డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రేషన్ డీలర్లు ముద్రించి పంపిణీ చేస్తున్న కార్డులను ఎవరు కూడా తీసుకోకూడదని స్థానిక తహసీల్దార్ రవీందర్ తెలిపారు. వినియోగదారులు వారి కార్డు నెంబర్లు చెబితే చాలు ఆన్లైన్ ద్వారా సరుకులను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. రేషన్ కార్డులకు సంబంధించి పలువురు వినియోగదారుల నుండి ఫోన్ ద్వారా ఫిర్యాదులు వచ్చాయని.. ఈ మేరకు సంబంధిత డీలర్లపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు.



సమాజానికి దిక్సూచి నవతెలంగాణ

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రస్తుత ఆధునిక సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను ముక్కు సూటిగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తు సమాజానికి నవతెలంగాణ దిన పత్రిక దిక్సూచిగా నిలుస్తున్నదని ఎస్ఐ రాజేందర్ రెడ్డి, డీఎం జి.లింగమూర్తి, ఏపీఎం బాలక్రిష్ణ అన్నారు. పోలీస్ స్టేషన్, ఐకెపి కార్యాలయల్లో నవ తెలంగాణ-2024 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారిదిగా ఉండేవే వార్త పత్రికలని, ప్రభుత్వం యొక్క మంచి, చెడులను వార్తల రూపంలో వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 క్రిష్ణయ్య, పోలీస్ సిబ్బంది, ఐకెపి సీసీ నర్సమ్మ ఆపరేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఏలిము రాక్ ప్రార్థన మందిరం 2వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ పరిధి అంబేద్కర్ కాలనీలోని ఏలిము రాక్ ప్రార్థన మందిరం 2వ వార్షికోత్సవ సువార్త పండుగ క్రైస్తవ సోదర సోదరిమణుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూపల్లి రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రవికుమార్ ,దైవ సందేశకులు పాస్టర్ జయపాల్, ప్రార్థన మందిర పాస్టర్ చంద్రశేఖర్, అబ్రహాం పాస్టర్, జయరాజ్ పాస్టర్, డేవిడ్ పాస్టర్, సత్య సంఘ పెద్దలు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



వికలాంగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల వికలాంగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మొన్నే పోచయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కమ్మకోల్ కృపవరం, కార్యదర్శిగా ఎండి.యాదుల్ రాంచందర్, నాగయ్య, శివకుమార్, మొగులయ్య, సత్యమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృపవరం మాట్లాడుతూ.. వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి.. వారికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. వారికి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల్లో రుణాలను మంజూరు చేయాలన్నారు. వికలాంగులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింప చేసేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు

జయలక్ష్మి నగర్ కాలనీలో సీతారాముల భారీ ఊరేగింపు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని మండే మార్కెట్ జయలక్ష్మి నగర్ ఫేస్ వన్ పరిధిలోని లక్ష్మీ గణపతి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిర తలంబ్రాలతో మంగళవారం భారీ ఊరేగింపును చేపట్టారు. జయలక్ష్మీ నగర్ ఫేస్ వన్ మరియు పేస్ 2 కాలనీ పురవీధుల గుండా సీతారాముల వారి బండితో ఊరేగింపు నిర్వహించి.. ఇంటింటికి తలంబ్రాలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ పట్లోళ్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్య నుంచి తెచ్చిన తలంబ్రాలను బీరంగూడ శంభులింగేశ్వర ఆలయం నుంచి తీసుకొచ్చి 11వ వార్డులోని జయలక్ష్మి నగర్ ఫేస్ 1, పేస్ 2 కాలనీల్లో భారీ ఊరేగింపు మధ్య భక్తులకు అందించినట్టు చెప్పారు. అనంతరం ఈ ర్యాలీలో పాల్గొన్న పలువురు ముఖ్యలను ఆలయ కమిటీ చైర్మెన్ భాస్కర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు..ఊరేగింపు అనంతరం లక్ష్మీ గణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వమించారు. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపాల్టీ నుంచి పలువురు ముఖ్య నాయకులు విచ్చేసి స్వామివారి తలంబ్రాలను స్వీకరించారు. ఈ ఊరేగి ంపు కార్యక్రమంలో లక్ష్మీ గణపతి దేవాలయం కమిటీ నిర్వాహకులు, వివిధ కాలనీలవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గుమ్మడిదల : గుమ్మడిదల మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరాముని అక్షంతలతో మంగళవారం భారీ ఊరేగింపును చేపట్టారు. గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం ఇంటింటికి అక్షంతలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, యువకులు, మహిళలు, రాజకీయాలకు అతీతంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధునిక వసతులతో ఘనపూర్ ప్రభుత్వ పాఠశాల

- రూ.4.50 కోట్లతో నూతన భవనం, ఫర్నిచర్.. ఈనెల 18న ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక వసతులు, అత్యాధునిక సౌకర్యాలతో పూర్తిస్థాయి ఫర్నిచర్‌తో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సౌజన్యంతో రూ.4 కోట్ల 50 లక్షలతో ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈనెల 18న పాఠశాల భవనాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రఘురామన్ తో కలిసి మంగళవారం ఉదయం పాఠశాల భవనాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠ శాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించిన గ్లాండ్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిది ద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావ్య కాశిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బాసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో పలు కాలనీలలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యంగా ప్రజలకు కావాల్సిన రోడ్లు, డ్రైనేజీల మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతమిస్తూ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడమే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికలను అమలు చేశామన్నారు. గ్రామస్థుల పూర్తి సహాయ సహకరాలతో దశల వారిగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వ హిస్తూ జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టామన్నారు. గ్రామస్తులు అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,నాయకులు, కాలనీ వాసులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ(ఏ) లోకి మార్చాలి

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని.. ఎన్నికల సమయంలో రాష్ట్రం లోని ముదిరాజ్ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలీట్ బ్యూరో సభ్యులు బి.నారాయణ ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ కులస్తుల చిరకాల వాంఛను కాంగ్రెస్ పార్టీ తీరుస్తుందన్న నమ్మకంతో ఎన్నికల్లో ముదిరాజ్‌లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు నిచ్చారన్నారు. గత ప్రభుత్వాలకు ముదిరాజ్ మహానుభావులు, మేధావులు, కులబాంధవులు, భావితరాల నాయకులు తమ న్యాయమైన డిమాండు కోసం ఎన్నో విజ్ఞాపనలు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. 2003లో అప్పటి సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముదిరాజ్‌లు ఇదే విషయంలో కూల్చివేసిన విషయం విధితమే అన్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌కు గుణపాఠం చెప్పారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో బీసీ-ఏలోకి మార్చుతూ తెచ్చిన జీవో నెంబర్ 15ను కొందరు నిలిపి వేయిస్తూ కోర్టును ఆశ్రయించడంతో అది పెండింగ్లో ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కమిషన్‌లో పెండింగ్లో ఉన్న రిపోర్టును సుప్రీంకోర్టుకు పంపి బీసీడీ నుంచి ఏలోకి మార్చే ఉత్తర్వులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చొరవ చూపితే రానున్న పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనాదిగా ముదిరాజ్ కులస్తులను ఓటు బ్యాంకుగా ఆయా పార్టీలు వాడుకొని వదిలేయడంతో ఆయా ఎన్నికల్లో ముదిరాజులు తగిన గుణపాఠం చెప్పిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ముదిరాజ్ కుల బాంధవులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టుతెలిపారు. ముదిరాజ్ కులస్తుల ఇతర విషయాల గురించి ఏమైనా సందేహాలు ఉంటే 8247262870 నంబర్ కాల్ చేయాలన్నారు.

ఘనంగా శ్రీ అక్షయ కాలేజ్ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్ స్థాపించి పదేండ్లు పూర్తైన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు, అక్షయ యూత్ ఫెస్ట్-2024ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రామకృష్ణ మఠానికి చెందిన స్వామి పూజానందా జీ స్వామి హాజరై మాట్లాడారు. వివేకానంద బోధనలను చదివితే.. ఏకాగ్రత, ఓర్పు, పట్టుదల పెంపొందిచ్చుకోవచ్చు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం మాట్లాడుతూ.. ఈ కళాశాలను 2014లో స్థాపించి.. విద్యార్థులకు ఇంటర్ విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఉత్సవాల్లో భాగంగా క్విజ్ క్రడలు, సెమినార్ టాలెంట్, హంటర్ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం ముగింపు సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, డైరెక్టర్లు సుధాకర్ జోషి, రాజు గౌడ్, భానుచందర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అమలు కానీ హామీలతో అధికారంలోకి కాంగ్రెస్..

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- నాయీ బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి



అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల సంఘ భవనానికి పూర్తి సహకారం ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. వందరోజుల గడువులోగా హామీలు అమలు కాకుంటే ప్రభుత్వంపై పోరాటం చేస్తామ న్నారు. ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, అష్టై శ్వర్యాలు, అందరికీ కలిసి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, ఘురా అధ్యక్షులు మామిళ్ళ నాగభూ షణం, చేర్యాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోశాధికారి శేఖర్, యువజనసంఘం అధ్యక్షులు చరణ్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాము, ఈరన్న నాయి, అంజన్న, మురారి, సత్యం, మారేపల్లి నరసింహులు, పుండరీకం, సాయినాథ్, సంగమేష్, రాజు, గోవర్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీతంను సందర్శించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని సంగారెడ్డిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకుల సహకారంతో అడ్మిషన్ల విభాగం నిర్వహించిన ఈ సందర్శన, విశ్వ విద్యాలయంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సౌకర్యాలను ప్రత్యక్షంగా చూపే లక్ష్యంగా సాగింది. సంగారెడ్డి నుంచి 130 మంది ట్రిబుల్ ఈ, ఈసీఈ విద్యార్థులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. ప్రయోగాత్మక అనుభవ కార్యకలాపాలతో వర్క్ షాప్‌ను ఈ విద్యార్థుల కోసం గీతం కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు నిర్వహించారు. వివిధ ఇంజ నీరింగ్ విభాగాలపై ఆచరణాత్మక అవగాహనను కల్పించారు.ఈ సంద ర్భంగా ఆయా విద్యార్థులు గీతమ్ లోని అత్యాధునిక మౌలిక సదుపాయా లు, అత్యాధునిక ప్రయోగ శాలలు, దాదాపు లక్ష పుస్తకాలతో కొలువుతీరిన గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీ, ఆడిటోరియం, సెమినార్ హాళ్లు, క్రీడా సౌకర్యాలు, వ్యాయామశాల, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దిన హాస్టళ్లను స్వయంగా చూశారు. విద్యా సంస్థ సామాజిక బా ధ్యతలో భాగంగా, ఇంటర్మీడియెట్, డిప్లొమా విద్యార్థుల కోసం వివిధ వర్క్ షాప్,అధ్యాపక వికాస కార్యక్రమాలు (ఎ ఫ్‌ఎపీ), చర్చాగోష్ఠులను గీతం నిర్వహిస్తున్న విషయం విధి తమే. వ్యక్తిగత, వృత్తిపర అభివృద్ధికి వర్తించే విభిన్న అంశాల్లో నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పరిశ్రమ నిపుణుల నేతృత్వంలో ఆయా విద్యార్థులు, వారి ఉపాధ్యా యులకు కార్పొరేట్ ప్రపంచంలోని జ్ఞానాన్ని అందజేయడమేగాక, వివిధ కెరీర్ అవకాశాలగురించి విడమరిచి చెప్పారు.

వ్యవసాయానికి సింగూరు నీరు విడుదల

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- ముమ్మరంగా వ్యవసాయ పనులు ప్రారంభం

నవతెలంగాణ-పుల్కల్



రబీ సీజన్‌లో రైతులు వరి సాగు కోసం గత నెల రోజుల ముందు నుంచే నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు. ఇప్పటి వరకే నాట్లు వేసేది ఉన్నప్పటికీ సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు వదలకపోవడంతో నాట్లు వేయడం రైతలు ఆపారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రైతులు ఎడమ కాలువ ద్వారా వ్యవసాయానికి నీరు విడుదల చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులను వేడుకున్నారు. దాంతో ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఏఈ మధుసూదన్ ఎడమ కాలువ ద్వారా నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టులో ప్రస్తుతం 24.951 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. దిగువకు వదిలిన నీటితో పుల్కల్ చౌటాకుర్ ఆందోల్ మండలాల్లోని సుమారు 80 చెరువులు నింపి 40 వేల ఎకరాలకు ఈ సాగునీరు అందుతుందన్నారు. కావున రైతులు ఇట్టి నీటిని వృధా చేయకుండా తమ అవసరాల నిమిత్తం వాడుకోవాలని సూచించారు. నీరు విడుదలతో కాలువకు ఇరువైపులా ఉన్న రైతులు తమ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. కొందరు నాట్లు వేయడం, మరికొందరు ట్రాక్టర్ కేజీవిల్ సహాయంతో దుక్కిలు తయారు చేయడం లాంటి పనులు మొదలపెట్టారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగరాజు, ఏఈలు మహిపాల్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ వేగవంతం

నవతెలంగాణ-ఝరాసంగం

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమ దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. మండల కేంద్రంలోని ఐకెపి, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయల్లో, ఇతర కళాశాలలో ఆన్‌లైన్ చేసే కార్యక్రమాలు గత 4 రోజులుగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ సంజీవరావు తెలిపారు. 40 మంది ఆపరేటర్లు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నా రు. దాదాపు 57శాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఆన్లైన్ కార్యక్రమాలు పూర్తి అవుతాయన్నారు. మండల వ్యాప్తంగా 11,130 యొక్క దరఖాస్తులు 33 పంచాయతీల ద్వారా వచ్చినట్టు చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆపరేటర్లు శ్రమిస్తున్నారన్నారు.

రాయిలాపూర్ పోడు భూముల సమస్య పరిష్కరించాలి...

- ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతి



నవతెలంగాణ-రామాయంపేట

ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామ పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గట్టు ప్రశాంత్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. హైదరాబాదులోని ఓ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రిని కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలిపినట్టు ప్రశాంత్ వివరించారు. అలాగే రాయి లాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 881లో 550 ఎకరాలు భూమి కోల్పోయిన రైతులందరికీ పట్టా పాస్ పుస్త కాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శివ, వినోద్, నవీన్, హరిబాబు, అశోక్, వెంకట్‌లు ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునేలా కష్టపడాలని ముఖ్యమంత్రి సూచించినట్టు ఆవుల రాజిరెడ్డి తెలిపారు.

హైవేరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన హైవే రోడ్డు పనులను మండల కేంద్రంలో ఎట్టకేలకు అధికారులు మంగళవారం ప్రారంభించారు. నవతెలంగాణ దినపత్రికలో 'నిలిచిన హైవే రోడ్డు పనులు' అని మంగళవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు పనులు మొదలుపెట్టారు. చక చకా కరెంటు వైర్లను ఫిట్టింగ్ చేస్తూ.. రోడ్డుకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. కాగా ఈ రోడ్డు పనులు పూర్తి అయితే వాహనదారులకు పూర్తిగా ఇబ్బందులు తొలిగినట్లేనని గ్రామస్తులు పేర్కొన్నారు.

బైక్ మెకానిజమ్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మెదక్

గ్రామీణ పురుషులకు బైక్ మెకానిజమ్‌లో నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఎస్బిఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 ఏళ్లలో నేర్చుకునే బైక్ మెకానిజంను కేవలం 30 రోజుల్లో ఫిబ్రవరి 1 నుంచి మార్చి 1 వరకు (ఇంజిన్ రిపేర్, ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టమ్ తో సహా) ఉచితంగా నేర్పుతారన్నారు. బైక్ మెకానిజంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో నెలరోజుల పాటు మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ పురుషులకు (18 ఏళ్ల నిండి 45 ఏళ్ల లోపు) ఉచితభోజన, వసతితో పాటుగా ఉచితంగా యూనిఫామ్ ఇచ్చి శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు టూల్ కిట్ ఉచితంగా ఇస్తామన్నారు. ఆసక్తిగల వారు రేషన్ కార్డ్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, 10 వ తరగతి మెమో జిరాక్స్,10 వ తరగతి చదవని వారు నేర్చుకొనవచ్చని తెలిపారు. నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను ఈనెల 31 వరకు సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9490103390, 9490129839 ఉదయం 10 నుండి సాయంత్రం 5 గం లోపు సంప్రదించాలన్నారు.



నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హవేలిఘనపూర్

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని హవేలీఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నవతెలంగాణ-2024 నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నవ తెలంగాణ పత్రిక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటుందన్నారు. పత్రికల ద్వారా సవ రాజంలో ప్రజలకు ప్రభుత్వ సమాచారం త్వరగా తెలిసే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సమీఉద్దీన్, పోలీస్ సిబ్బంది స్వామి,జయనంద్, బేతయ్య దివ్య కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

సుహాసినిరెడ్డిని కలిసిన పైడి శ్రీధర్ గుప్తా



నవతెలంగాణ-కౌడిపల్లి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి ఆమె నివాసంలో పైడి శ్రీధర్ గుప్తా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శ్రీధర్ గుప్తా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కీర్తిశేషులు కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో 25 ఏండ్ల నుంచి తనకున్న పరిచయాలతో సువాసిని రెడ్డిని కలవడం జరిగిందన్నారు. అనంతరం నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సుహాసిని రెడ్డి రాజకీయంలో మరింత ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, విజయ్ గౌడ్, ఆరిఫ్, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల గుర్తింపుపై పాఠశాలల సందర్శణ



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఇంక్లూడ్ ఎడ్యుకేషన్ కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ సతీష్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఇద్దరు దివ్యాంగుల విద్యార్థులను గుర్తించి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంక్లూడింగ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ సర్వే జరిగే తీరును అడిగి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంక్లూడింగ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్‌లు బి రాజయ్య, నరేష్, పీజీహెచ్‌ఎం భాగ్యమని, పిఎస్ టీచర్ రాజయ్య తదితరులు పాలొన్నారు.

నూతన తహసీల్దార్‌ను సన్మానించిన డీలర్లు



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్, మనోహరాబాద్

మనోహరాబాద్ మండలం తహసీల్దారుగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డిని మనోహరాబాద్ మండల డీలర్లు అందరూ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేయాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంగం మండల అధ్యక్షులు అజయ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గుప్తా, సత్యనారాయణ గౌడ్ నర్సింలు లక్ష్మణ్ రాఘవేందర్, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సద్గురు శబరిమాత 26వ వార్షికోత్సవం

నవతెలంగాణ-హవేలిఘనపూర్

మండల పరిధిలోని తొగుట గ్రామంలో శ్రీ సద్గురు శబరిమాత 26వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గీతా పారాయణం, సంకీర్తన, అమ్మ చిత్రపటం ఊరేగింపు, బిక్షాటన, సామూహిక కుంకుమార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాలు, పతాకావిష్కరణ, అఖండ దీపం, విఘ్నేశ్వర పూజ, అన్నదాన కార్యక్రమం కార్యక్రమాలను ఆలయ సిబ్బంది, గ్రామ భక్త బృందం ఘనంగా చేపట్టారు. అమ్మవారి వార్షికోత్సవానికి మెదక్, హవేలి ఘనపూర్ మండలాల నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, సర్పంచ్ మంద శ్రీహరి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శబరిమాత భక్త మండలి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన పులిమామిడి రాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం 2004-క్యాలెండర్‌ను సంగారెడ్డి ముదిరాజ్ జిల్లా కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు బి.మురళీధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కోశాధికారి ఏ. కృష్ణ ప్రచార కార్యదర్శి ఆర్కే. రామకృష్ణ, సలహాదారు చంద్రశేఖర్, ముదిరాజ్ బంధువులు కొట్లాపూర్ శ్రీనివాస్, బొట్టు వెంకన్న, సురేష్ కుమార్, శివకుమార్, శ్రీనివాస్, నారాయణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-మెదక్

పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చ్-2024లో జరగనున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ముందస్తు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడానికి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి సబ్జెక్ట్ టీచర్లు అందరూ కృషి చేయాలన్నారు.జిల్లా నుండి ఈ సంవత్సరం మొత్తం 10,300 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, 10వ తరగతి ఫలితాలపై సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతీ ఒక సబ్జెక్ట్ టీచర్ పాఠ్యాంశాలను సులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించి, పునఃచరణ చేయాలన్నారు. ప్రతీ పాఠశాలలో 'లక్ష్య' కార్యక్రమంలో భాగంగా ఫర్మాఫర్స్.. పీర్ గ్రూప్ లర్నర్స్.. టీచర్ అసిస్టెంట్ లర్నర్స్ అని మూడు గ్రూప్‌లుగా విభజించి వారికి అనుగుణంగా విద్యా బోధన చేయుటకు, తగిన వ్యూహాలను తయారు చేయుటకు, వాటి అమలును పర్యవేక్షణను, ప్రత్యేకంగాను ఆన్లైన్ విధాన ంలోను పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు తగిన మార్గదర్శక సూచనలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ మాట్లాడుతూ..జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఇప్పటివరకు ప్రణాళిక ప్రారంభం అయినట్లు తెలిపారు. నవంబర్ 1 నుండి ఉదయం 8:30 నుండి 9:30 వరకు ప్రత్యేక పునఃచరణ తరగతులు ప్రారంభించగా, జనవరి 2 నుండి సాయంత్రం 4:45 నుండి 5:30 వరకు రోజు రెండు గంటలు అధనంగా పునఃచరణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి మెట్టు, ఉన్నతి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరచిన ఉపాధ్యాయుల తరగతి కార్యకలాపాల పై సంకలనం చేసిన పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ విషయంలో చొరవ చూపిన తూప్రాన్ మండల నోడల్ అధికారి సత్యనారాయణను అభినందించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారులు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శంకర్ నాయక్, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్ల నాయక్, డిఎఫ్ఓ రవి ప్రసాద్, వ్యవసాయ అధికారి గోవింద్, సిపిఓ కృష్ణయ్య, ఏఎంఓ సుదర్శన మూర్తి, ఎంఇఓలు నీలకంఠం, బుచయ్య నాయక్ పాల్గొన్నారు.

ఈనెల12న సింగూర్ నీటి విడుదల



నవతెలంగాణ-మెదక్

2023-2024 సంవత్సరానికి గాను రైతులకు యాసంగి పంటల కోసం సింగూర్ నీటిని ఈనెల 12 నుంచి విడుదల చేస్తున్నట్టు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నీటి పారుదల శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగూరు నీటి విడుదల వల్ల మెదక్, హవేలీఘనపూర్, కొల్చారం, పాపన్నపేట్ మండలాల్లోని 21,625 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ నెల 12 నుంచి సింగూరు నుంచి నీటి విడుదల అనంతరం ఘనపూర్ డ్యాం చేరడానికి 2,3 రోజుల సమయం పడుతుందని, సింగూరు నుంచి వచ్చే నీటిని 8 నుంచి 10 విడతల్లో ఏప్రిల్ నెల వరకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నీటి విడుదలకు వారం నుంచి 10 రోజుల సమయం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఏసయ్యా, ఈఈ శ్రీనివాస్ రావు, డిఈలు, ఏఈలు, నీటిపారుదలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు తనిఖీల్లో పట్టుబడిన దొంగ..

4 బైకులు, 24 సిలిండర్లు స్వాధీనం

వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశ్



నవతెలంగాణ-మెదక్

వెతకబోయిన తీగ కాలికి తాకినట్టు.. చోరీలకు పాల్పడిన దొంగ సాధారణ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. తీగలాగితే డొంకంతా కదిలినట్టు పట్టుబడిన దొంగను విచారించగా దొంగిలించిన 4 బైకులు, 24 డొమెస్టిక్ సిలిండర్లను పోలీసులు గుర్తించారు. ఈ ఘటన మెదక్ పట్టణంలో మంగళవారం జరిగింది. పట్టణ సీఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం..

మెదక్ పట్టణంలోని బోధన్ చౌరస్తాలో పోలీసులు మంగళవారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఓ ద్విచక్ర వాహనం పై సిలిండర్ తీసుకెళ్తూ గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. వాహనాన్ని ఆపి పత్రాలు చూపించమని అడగగా వాహనానికి సంబంధించి కాగితాలు చూపకపోవడం, సిలిండర్‌కి సంబంధించి వివరాలను తెలపకపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. దాంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తి.. సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తుడు మామిడి శ్రీకాంత్‌గా పోలీసులు గుర్తించారు. మెదక్ పట్టణంలోని చంద్రభవన్ వెంచర్‌లో దొంగతనం చేసిన సిలిండర్ వివరాలు, దుర్గకాలనీలో దొంగతనం చేసిన బైక్ వివరాలను పోలీసులు తెల్సుకున్నారు. కాగా గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో చేసిన దొంగతనాలను కూడా అతడు ఒప్పుకున్నాడు. అలాగే రామాయంపేట, చేగుంట, తూప్రాన్ ప్రాంతాల్లో చేసిన బైకు దొంగతనాలు కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. విచారణలో భాగంగా దొంగతనం చేసి దాచిపెట్టిన నాలుగు బైకులు, 26 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని, నిందితుడిని జుడిషియల్ రిమాండ్ పంపడం జరిగిందన్నారు.

తప్పుల్లేకుండా డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని, డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతీ గ్రామ పంచాయతీకి కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకోవాలన్నారు. రెండు రోజుల్లోగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ అనుకున్న స్థాయిలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే జరగాలని ప్రైవేట్ కేంద్రాల్లో నమోదు చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసీరామ్, ఆర్‌ఐ జయ భారతరెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులకు జీవన ఎరువులు అందించడమే లక్ష్యం





నవతెలంగాణ-కౌడిపల్లి

రైతులకు నాణ్యమైన జీవన ఎరువులు అందించడమే లక్ష్యంగా.. కౌడిపల్లి మండలం తునికి సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రం సేంద్రియ వ్యవసాయంపై జిల్లా రైతులకు తక్కువ ధరకే ఎరువులను అందజేస్తున్నదని సీనియర్ సైంటిస్ట్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణలో 33 కృషి విజ్ఞాన కేంద్రాలు ఉండగా.. రైతులకు సేంద్రియ విధానం పట్ల అవగాహన, భూమి పరిశీలనలు, ఎరువుల వాడకం పై అవగాహన కల్పించడంలో తునికి కృషి విజ్ఞాన కేంద్రం తెలంగాణలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గత నాలుగేండ్ల నుంచి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా మెదక్ జిల్లాలో 15వేల మంది రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపటం జరిగిందన్నారు. జీవన ఎరువులతో భూ సారం పెరగడం, భూమిలోని లవణాలు పెరిగి దిగుబడికి అనుకూలిస్తాయన్నారు. జీవన ఎరువులతో రాబోయే కాలానికి భూమి అనువుగా మారి ఎక్కువ కాలం పంటలు పండే అవకాశం ఉంటుందన్నారు. క్రిమిసంహారక మందులు పంటలకు వాడటం వల్ల రోగాలు వచ్చి ఆసుపత్రుల పాలు కావడంతో పాటు భూసారం తగ్గి దిగుబడి కూడా తగ్గడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. క్రిమిసం వరకు మందులతో భూమిలో లవణాలు క్షీణించి భూమి గట్టిగా ఏర్పడి రానున్న రోజుల్లో వ్యవసాయమే కాకుండాపోతుందన్నారు. రైతుల యోగక్షేమాల కోసమే జీవన ఎరువులు వాడటంతో పాటు సేంద్రియ వ్యవసాయం చేస్తే మంచి లాభాలు గడించడంతోపాటు మనిషి మనగడ మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి ఆరోగ్యం కాపాడుకుంటే బిపి, షుగర్ ఇతర వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటాయని.. అందుకే కృషి విజ్ఞాన కేంద్రంలోని జీవ నియంత్రణ ఎరువులు, పంట మెలకువల పై ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ ధరకే కృషి విజ్ఞాన కేంద్రం తరఫున జీవ నియంత్రణ ఎరువులు విక్రయిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ షాపుల యజమానులు సైతం రైతులను దృష్టిలో పెట్టుకొని జీవ నియంత్రణ ఎరువులు పై రైతులకు అవగాహన కల్పించి భవిష్యత్తు తరాలకు బాటలు వేసేలా కృషి చేయాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రానికి ఇప్పటికే పలు అవార్డులు సొంతం చేసుకోగా మరింత సహాయం రైతులకు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతోనే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

సస్య రక్షణపై 'రైతు క్షేత్ర పాఠశాల'



నవతెలంగాణ- చేగుంట

మొక్కజొన్నల్లో వచ్చే చీడపీడల గురించి, యాజమాన్య పద్ధతుల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై 'రైతు క్షేత్ర పాఠశాల' ద్వారా సహాయ సస్యరక్షణ అధికారి ఎం.రవిశంకర్ రైతులకు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. సమగ్ర సస్యరక్షణ కేంద్రం జీడిమెట్ల, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని మక్క రాజుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు క్షేత్ర పాఠశాల అవగాహన సదస్సును నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి 20 మంది రైతులు, పదిమంది మహిళ రైతులు హాజరయ్యారు. సీజనల్‌లో మొక్కజొన్న పంటలో వచ్చు చీడపీడల గురించి యాజమాన్య పద్ధతిలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించడంతోపాటు, పంటలో చీడపీడలు వస్తే నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. పంట వేసినప్పటి నుండి సరైన సమయంలో కలుపు తీయడం, మండల వ్యవసాయ అధికారులచే సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి,రైతులు పాల్గొన్నారు.

ప్రయివేటు స్కూల్, కాలేజ్ బస్సు డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రయివేటు కాలేజ్, స్కూల్ బస్సు డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలని, బస్సు డ్రైవర్స్ అందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రయివేటు స్కూల్, కాలేజ్ బస్ డ్రైవర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ మంగళవారం విస్తృత స్థాయి సమావేశాన్ని స్థానిక శివాలయం దగ్గర నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ స్కూల్, కాలేజ్ బస్ డ్రైవర్స్ అందరూ కలిపి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. సదాశివపేట పట్టణంలో ఉన్న బస్ డ్రైవర్స్ అందరూ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఏ ప్రమాదం జరిగినా.. ప్రభుత్వ యంత్రాంగం మాత్రం బస్సు డ్రైవర్లని సాకుగా చూపి శిక్షలు వేయడం దుర్మార్గమన్నారు. ప్రమాదాలు జరగడానికి రోడ్లు విస్తా రంగా లేకపోవడం, సరైన సిగ్నల్స్ లేకపోవడం కూడా కారణమన్నారు. బస్సు డ్రైవర్లకు అందరికీ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అదేవిధంగా ఈఎస్ఐ పిఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని.. చట్టపరమైనా సౌక ర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్సు డ్రైవర్ యూనియన్ నాయకులు బి.శ్రీనివాస్, ఎండీ. మైబలి జి. శ్రీనివాస్, నర్సింలుగౌడ్, జగన్, రాజు, శ్రీనివాస్, మహేందర్ పాపయ్య, భాస్కర్‌శేఖర్, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుండాలని అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ముది రాజ్ అన్నారు. మండల పరిధిలోని పటేల్ గూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నవ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ ఈర్ల దేవానంద్ మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నవతెలంగాణ పత్రిక వారధిగా పనిచేస్తున్నదన్నారు. భవిష్యత్తులోనూ అదే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షాన నిలిచే నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ పాఠకుల ఆదరణ కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఈర్ల శ్రీకాంత్, స్థానిక నాయకులు, వివిధ కాలనీల వాసులు, అమీన్‌పూర్ రిపోర్టర్ బాదిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమల బయలుదేరిన అయ్యప్ప భక్తులు

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని వివిధ గ్రామాల్లో అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో మంగళవారం పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం చేపట్టి.. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు, మహిళలు గాంధీ విగ్రహం నుంచి కొత్త బస్ స్టాప్ వరకు అయ్యప్ప భక్తి పాటలతో వెళ్లి.. అక్కడినుంచి అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రంజిత్ గౌడ్ స్వామి, వీరమల్లు బాలకృష్ణ స్వామి, యేసు స్వామి, మధు గౌడ్ స్వామి, నాయిని వెంకట్ స్వామి , నవీన్ రెడ్డి స్వామి, వీర పట్నం యాదగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మండలంలోని జూకల్ గ్రామ ప్రజలకు వికసిత్ భారత్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ పథకాలపై మంగళవారం అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో జూకల్ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, బీజేపీ మండల నాయకులు శ్రావణ్ కుమార్, మంగళ కృష్ణ, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల చావులను అరికట్టాలి

నవతెలంగాణ-జహీరాబాద్

సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతోందని.. వాటిని వెంటనే అరికట్టాలని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కారణం రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని సంక్షేమ గురుకులాల్లో విద్యార్థుల మరణాల పరంపర కొనసాగుతుందని అయినా అధికా రులు పట్టించుకోవడంలేదన్నారు. ఇటీవల కాలంలో 5 మంది విద్యార్థులు గురుకులాల్లో మృతి చెందారన్నారు. రెండ్రోజుల క్రితం రంజోల్ సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువు తున్న బేగరి స్వప్న క్లాస్ రూమ్‌లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నదన్నారు. ఇంత మంది విద్యార్థులు చనిపోతన్నా.. అధికారులకు పట్టడం లేదన్నారు. ఈ ఘటనలను చూస్తే విద్యార్థుల మీద పర్యవేక్షణ లేదని స్పష్టంగా కనబడుతోందన్నారు. గురుకులాల్లో పేద విద్యార్థులే చదువుకుంటారని.. కాబట్టి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వమే భరోసా కల్పించాలన్నారు. జిల్లాలోని గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల మరణాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల మరణాలనుఅరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆర్థికంగా ఆదుకున్నందుకు సర్పంచ్‌కి కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని హూగ్గెల్లి గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ మూడో ఏడాది విద్యార్థి బొడ్డు జగన్మోహన్ చదువుకు ఆర్థికంగా సహకరించిన బూచలేల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డికి.. విద్యార్థి కుటుంబ సభ్యులు బూచినేని గ్రామానికి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి శివరాం మాట్లాడుతూ.. తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని.. ఇలాంటి సమయంలో తమ కుమారుడి ఎంబీబీఎస్ చదువు కోసం బూనినేని సర్పంచ్ వెంకటరెడ్డిను అడడగ్గా వెంటనే స్పందించాడన్నారు. ఆయన సాయం మర్చిపోలేమన్నారు. ఈ విషయం గురించి సర్పంచ్ వెంకటరెడ్డికి తెలియగానే.. తన స్నేహితుడు వ్యాపారవేత్త వినోద్ కు మార్ ద్వారా మూడు సంవత్సరాలు కాలేజ్, హాస్టల్ ఫీజు దాదాపుగా రూ.6.50 లక్షల వరకు సాయం చేయడానికి ముందుకు వచ్చినట్టు తెలిపారు. ముందస్తుగా కాలేజ్ ఫీజు కూడా చెల్లించారన్నారు. తన కుమారుడి చదువు కోసం సాయం అందించిన వారిద్దరకి రుణపడి ఉంటానన్నారు.

జోరుగా పత్తి కొనుగోళ్లు..



నవతెలంగాణ-సదాశివపేట

గత కొన్ని రోజులుగా పత్తి కొనుగోలు జోరుగా సాగుతున్నాయి. కాగా రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సేకరిస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.6,920 మద్దతు ధర నిర్ణయించిన విషయం విధితమే. కాగా సీసీఐ సదాశివపేట సెంటర్ ఇంచార్జ్ వరప్రసాద్ మాట్లాడుతూ.. మంగళవారం వరకు 1.46 వేల 845 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా పత్తి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు.

వాసవీక్లబ్ జోన్ చైర్ పర్సన్‌గా చింత రాజేంద్రప్రసాద్



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లావి 105ఏ గవర్నర్ భానూరి నర్సింలు చేతుల మీదుగా జోన్ చైర్ పర్సన్ నియామక పత్రం తీసుకున్నట్లు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లా, రీజియన్‌లో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. జోన్ చైర్మన్‌గా నియమించిన వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటరేష్నల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కొర్తివాడ రాజేందర్, గంప కృష్ణమూర్తి, మంకాల శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను మద్దూరు మండల నోడల్ అధికారి వరదరాజు, మద్దూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని అన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మద్దూరు మండల అధ్యక్షులు రంగు రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు, ఉపాధ్యక్షులు రాజేశం, కోశాధికారి సంపత్, గౌరవ అధ్యక్షులు హనుమారెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

మార్కెట్‌లో హరితవనం

- రైతులకు సకల సౌకర్యాలు
- గిడ్డంగులు, ధాన్యం ఆరబెట్టుకున్నందుకు ప్రత్యేక షెడ్లు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఆకుపచ్చగా కనిపిస్తోంది. దశాబ్దాల క్రితం నాటిన మొక్కలు ఇప్పుడు వేపుగా పెరిగి చెట్లుగా దర్శనమిస్తున్నాయి. రైతులు పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలను వ్యవసాయ మార్కెట్లో అమ్ముకునేందకు వీలుగా సదుపాయాలు కల్పించారు. మద్దతు ధర కల్పిస్తున్నారు. మార్కెట్ ఏర్పడిన నాటినుంచి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ అద్భుతంగా అభివృద్ధి జరిగింది. రూ.6 కోట్లతో స్వాగత తోరణం, అద్భుత టెక్నాలజీతో ఇన్ టెక్నాలజీతో భారీ షెడ్ల నిర్మాణం, సీసీరోడ్లు, రైతుల కోసం విశ్రాంతి భవనం, భోజనశాల, రైతు, కాడెడ్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి హమ్ హరేకృష్ణ వారి సహకారంతో రూ.5 భోజనం సదుపాయం కల్పించారు. ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో హరిత విప్లవానికి నాంది పలికింది. ఆకుపచ్చ వాతావరణం కన్పిస్తున్నది. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ను 2014 తర్వాత



అభివృద్ధి చేసుకోడదంతో రైతులకు సకల సదుపాయాలు అందుబా టులోకి వచ్చింది.రాజీవ్ రహదారి పక్కన గుడిసెల పక్కనే కుర్చొని కూరగాయలు అమ్ముకునేవారు. 2014కు ముందు రోజూ అదేమార్గం తన నియోజ కవర్గానికి వెళ్లే మార్గంలో అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు చూసి సకల ఏర్పాట్లు చేశారు. గడిచిన తెలంగాణ ప్రభుత్వంలో గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ సమీపంలోని పాతూర్ చౌరస్తా వద్ద రూ. కోటి వెచ్చించి కూరగాయల వ్యాపారుల కోసం భారీ షెడ్ నిర్మాణం చేయించారు. గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ సమయంలోని పాతూర్ చౌరస్తా వద్ద నిత్యం పాతూర్ గ్రామానికి చెందిన మహిళా రైతులు వ్యవసాయ పొలాల్లో పండించిన తాజా కూరగాయలకు అమ్ముతారు. మహిళా రైతులు ఇబ్బందులకు లేకుంటే చర్యలు తీసుకున్నారు. కూరగాయలు అమ్ముకునేందుకు భారీ షెడ్, మొక్కజొన్న కంకులు అమ్ముకునే వారికి ప్రత్యేకంగా మరో షెడ్యూల్ వాహనదారులకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. మార్కెట్లో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా షెడ్లు ఆకర్షంగా నిలిచాయి. సీసీరోడ్ల నిర్మాణం కోటి రూపాయలతో పూర్తి చేశారు. గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ పాతూరు వద్ద ఆహ్లాదకర వాతావరణం గత ప్రభుత్వ సహకారంతో మార్కెట్ అభివృద్ధి చెందింది. అప్పటి సహకారంతో అభివృద్ధి జరిగింది. సీసీ రోడ్లు, విశ్రాంతి భవనం, పాతూర్ వద్ద కూరగాయల మార్కెట్ పనులు దీపం. రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసుకు నేందుకు గోదాంలు నిర్మించారు. వ్యవసాయ మార్కెట్ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను అనుకూలంగా షెడ్లు నిర్మించినట్లు రైతులు గుర్తు చేసుకుంటున్నారు.







ఎస్టీయూటీఎస్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా సమీకృత కలెక్టర్ రేట్ సముదాయంలోని జిల్లా విద్యా కార్యాలయంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి ఎస్టీయూటీఎస్ 2024 డైరీని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టి ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మట్టపల్లి రంగారావు, ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి లింగారెడ్డి, రాష్ట్ర ప్రచురణ కమిటీ కో కన్వీనర్ రాచకొండ భూపాల్, రాష్ట్ర సిపిఎస్ కమిటీ కో- కన్వీనర్ మోర గణేష్, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి కంతుల రాములు, చిన్నకోడూరు మండల అధ్యక్షులు వేణు కుమార్, దుబ్బాక మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, బెజ్జంకి మండల అధ్యక్షులు రామంచ రవీందర్, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు బాల నర్సయ్య, నారాయణరావుపేట మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, సిద్దిపేట అర్బన్ మండల ఆర్థిక కార్యదర్శి రాజు, నాయకులు బస్వరాజు కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

నేడు నంగునూరులో టీహెచ్ఆర్ క్రికెట్ ట్రోఫీ

నవతెలంగాణ-నంగునూరు

నేడు నంగునూరు మండల కేంద్రంలో టీహెచ్ఆర్ క్రికెట్ ట్రోఫీ నిర్వహించినున్నట్లు ఆర్గనైజర్స్ వెల్లడించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక భాగంలో టిహెచ్ఆర్ క్రికెట్ ట్రోఫీ ఉదయం 10.30 నిమిషాలకు ప్రారంభమవుతాయన్నారు. నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఎంపీపీ,జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు,పీఏసీఎస్ చైర్మెన్లు,కో ఆప్షన్ మెంబెర్, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,మండల మహిళ అధ్యక్షురాలు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు,మండల సోషల్ మీడియా విభాగం, మండల పార్టీ విద్యార్థి విభాగం,యూత్ విభాగం, పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు హాజరు కావాలని కోరారు.

సర్పంచి ఆధ్వర్యంలో సంకల్పయాత్ర



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మద్దూరిశ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత్ జోడో సకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ ఇప్పటి వరకు వంట గ్యాస్ లేని వారికి ఫ్రీగా వంట గ్యాస్ కోసం అప్లికేషన్ తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశ వర్కలు,కో ఆప్షన్ సభ్యులు గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థులు గ్రామయువత పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్, ఆట వస్తువుల వితరణ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ యుపిఎస్ పాఠశాలకు, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన తవిటి భూమయ్య, ఆయన మిత్రులు జీనేష్, మోహిత్ కలిసి రూ.50 వేల విలువచేసే మైక్‌సెట్ బాక్సులు, పిల్లలకు ఆట వస్తువులను పంపించడంతో మంగళవారం సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టిన ఊరు పై మమకారంతో తవిటి భూమయ్య పాఠశాల అభివృద్ధి కోసం అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.పిల్లలకు ఆట వస్తువులు. పాఠశాలకు మైక్ సౌండ్ బాక్సులు.ఇప్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిసె అంజయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తవిటి సంధ్య, ఉపాధ్యాయులు బూరుగు కనకయ్య, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, సరళ, సుహాసిని, సరోజినీ దేవి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్దిపేట

నేడు మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని స్థానిక లీడ్ బ్యాంక్ ప్రతినిధి సత్య జిత్ అన్నారు. ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాశ్చాత్య దేశాలలో ప్రతి ఒక్కరు పుట్టిన వెంటనే ఇన్సూరెన్స్ కలిగి ఉండే సౌకర్యం ఉందన్నారు. మన భారతదేశంలో కూడా భవిష్యత్తులో అలా ఉండే అవకాశం ఉందన్నారు. ఇంత జనాభా ఉన్న భారత దేశంలో కేవలం 20 శాతం మంది మాత్రమే ఇన్సూరెన్స్ ను కలిగి ఉండడం బాధాకరమైన అంశమని, విద్యార్థుల పైన ప్రతి ఒక్కరి చేత ఇన్సూరెన్స్ ను కలిగి ఉండేలా అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందన్నారు. ఇఫ్కో టోక్యో ప్రతినిధి రాజసింహ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కు సంబంధించిన ఏలాంటి సందేహాలు ఉన్న తమ బ్రాంచ్ కు సంప్రదించవచ్చునని, తమ లక్ష్యం సిద్దిపేట జిల్లాలో 100 శాతం ఇన్సూరెన్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ , శ్రీనివాస్ రెడ్డి, బిజేష్, శరత్, జిలానీ భాష , రాజు, బాలకిషన్, వేణు లు పాల్గొన్నారు.

అమెజాన్ సంస్థ శిక్షణ తరగతులను రద్దు చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలో ప్రతి ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులకు రెండు విడుతలుగా బహుళ జాతి సంస్థ అయిన అమెజాన్ శిక్షణ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వీటిని వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజయేందర్‌రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఉన్నతి కార్యక్రమం పేరుమీద ఒత్తిడిని కొనసాగిస్తూ, పదవ తరగతి విద్యార్థులకు ఉదయము, సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పైన మరొక బహుళ జాతి కార్పొరేట్ సంస్థ ఎలాంటి శిక్షణ పొందని వ్యక్తులచేత శిక్షణ తరగతులను నిర్వహించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యా అధికారులు లేదా ప్రొఫెసర్లు మాత్రమే నిర్వహించాల్సిన శిక్షణ తరగతులను వ్యాపార సంస్థలకు అప్పజెప్పడాన్ని మానుకోవాలని, వెంటనే ఈ శిక్షణ తరగతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. భాస్కర్ రెడ్డి,



సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు జానకి రాములు, పద్మయ్య ,విష్ణువర్ధన్, జిల్లా నాయకులు ఈ సత్యనారాయణ, నరసింహారెడ్డి, మహమూద్, మల్లేశం, శివాజీ , నరేందర్, విద్యాసాగర్, జనార్ధన్ రెడ్డి, రాములు, మహేందర్, సుధాకర్ రెడ్డి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులతో హైదరాబాద్‌లో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు సిద్దిపేట కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కు కృషి చేయాలని, ఈ బాధ్యత నియోజకవర్గ ఇంచార్జ్ ల పై ఉంటుందని, ఈ ఎన్నికల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల లో గెలుపుకు కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీ లు వేసి కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయాలి అని పిలుపునిచ్చారని తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు ప్రజల్లో ఎక్కువ సమయం కేటాయించి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకరవాలని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గురించి ఎవరైతే దరఖాస్తులు పెట్టుకున్నారో ఆ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందేలా చూడాలని పూర్తి బాధ్యత నియోజకవర్గ ఇన్చార్జులు లు



తీసుకొని వారికి న్యాయం చేయాలని దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలి

అదనపు జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంఈవో, ఎంఎన్ఓ, సిఎచ్ ఎం లు, ఉపాధ్యాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు ముగిసె వరకు ఏ ఒక్క ఉపాధ్యాయుడు సెలవు తీసుకోకుండా పనిచేయాలని సూచించారు. ప్రతి జిల్లా విద్యాధికారి మొదలు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అలాగే కిందిస్థాయి సిబ్బంది ఉపాధ్యాయులు సైతం వార్షిక పరీక్షలు ముగిసె వరకు ప్రతినెల వారీగా టూర్ డైరీని తయారు చేసుకుని తమ సంతకంతో తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో 5o1 అనే సూత్ర ప్రాయంగా ఉపాధ్యాయుడు బోధన జరపాలి. 5 రోజులు ట్రాన్సాక్షన్ 1 రోజు అసెస్మెంట్ చెయ్యాలని సూచించారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ సంబంధిత పోర్టల్ లో ప్రతిరోజు ఎఫ్ఎల్ఎన్, ఉన్నతిలలో విద్యార్థుల హాజరు శాతం ఇతరత్రా వివరాలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, రోజు వారిగా అటెండెన్స్ వివరాలను యాప్ లో అప్లోడ్ శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ లకు తెలిపారు. యాప్ సాంకేతిక సమస్యలు, ఇతరత్రా కారణాల చెప్పి అప్లోడ్ చేయని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఎంఈఓ మీకు కేటాయించిన పాఠశాలలను తప్పనిసరిగా విజిట్ చేసి పాఠశాలలో జరుగుతున్న పాఠ్యాంశ బోధన, మధ్యాహ్న భోజన పథకం ఇతరత్రా అంశాల్ని ప్రతి ఒక్కటి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్ తప్పనిసరిగా కేటాయించాలని, పిల్లలకు రైటింగ్ ప్రాక్టీస్ తప్పనిసరి. సమావేశంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ భాస్కర్ పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ రాష్ట్ర సమావేశాలకు గజ్వేల్ నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐ టీ యు అనుబంధం ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతున్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గంతో పాటు సిద్దిపేట జిల్లా యూనియన్ నాయకులు హాజరయ్యారు. మంగళవారం బుధవారం ఈ సమావేశాలు జరుగుతున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యన్. స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న విద్యుత్ కార్మిక సమస్యలు చర్చకు వచ్చినట్లు ఆయన చెప్పారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇచ్చి పూర్తిస్థాయిలో పర్మినెంట్ చేయాలని ఆయన కోరారు. అన్మేండ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని. పీస్ రేట్ కార్మికులకు కనీస వేతన కల్పించాలన్నారు. బిఇపియఫ్ నుంచి జిపియఫ్ (ఓల్డ్ పెన్షన్ విధానం) ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జేఎల్ఎం టు ఏఎల్ఎం అన్ని స్థాయిలో ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉద్యోగి సమస్యల మీద సమగ్రంగా చర్చించినట్లు ఆయన చెప్పారు. దీనికి ఆల్ ఇండియా కమిటీ మన తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు తెలిపి అవసరమైతే మన పోరాటానికి ప్రత్యక్షంగా భాగస్వామ్యం అవుతామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశంలో ఉన్నారు. సమావేశంలో టి ఎస్ ఎస్ పి డి ఎస్ సి ఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్రారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంటుపల్లి సధాకర్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దూలం యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోధా రంగనాథస్వామి కల్యాణం



నవతెలంగాణ-నంగునూరు

ధనుర్మాసం దేవతలకు పరమ పవిత్ర మాసమని పూజారి డింగరి రంగాచార్యులు, శ్రీచరణాచార్యులు అన్నారు. పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో మంగళవారం గోధా రంగనాథస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. సిద్దిపేటలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి డింగరి రంగాచార్యులు గోధా, రంగనాథస్వామి కల్యాణ విశిష్టతను వివరించారు. గోధాదేవి స్వామివారిని పరిణయ మాడేందుకు ధనుర్మాసంలో నెల రోజులపాటు తిరుప్పావై అనుసంధానం చేసిందన్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో జరిగే స్వామివారి కల్యాణం చూసినా, పూజలు నిర్వహించినా సకల పాపాలు తొలగిపోతాయన్నారు. అనంతరం వెంకటేశ్వరాలయ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విష్ణుతేజాచార్యులు, వికాస తరంగిని భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

వేద సాగుతో లాభాలు



నవతెలంగాణ-మర్కుక్

వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని దామరకుంట గ్రామంలో డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు చేస్తున్న రైతు పడిగే గణేష్ పొలాన్ని పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 450 ఎకరాలలో వరిని ఈ పద్ధతిలో సాగు చేస్తున్నారని తెలియజేశారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మర్కుక్ లో దాదాపు 120 ఎకరాలలో వెద జల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తున్నరన్నారు. వరిలో విత్తనం వెదజల్లే పద్ధతతో రైతాంగానికి అనేక లాభాలున్నాయని,నారుమడి పద్ధతిలో ఎకరాకు 25%--%30 కేజీల విత్తనం అవసరం ఉంటుందన్నారు. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని,నారు మడికి రూ. 2 వేలకు పైగా ఖర్చవుతుందన్నారు. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుండి రూ. 6వేలు ఖర్చు అవుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుందని, కూలీల ఖర్చు అసలే ఉండదన్నారు. ఒక వ్యక్తి రోజుకి రైతులు మూడెకరాల వరకు విత్తనం చేసుకోవచ్చన్నారు. దీని వలన ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు వర్ధన్, అశ్విని, గణేష్ తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 10 జనవరి 2024 | www.navatelangana.com

కరాటే పోటీలలో బంగారు పతకం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బీకం ఫైనలియర్ చదువుచున్న ఎం.ఉదయ ఇటీవల హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కళాశాలలో నిర్వహించిన టోర్నమెంట్‌లో క్యాటగిరి 45 కె జి ఎస్ కరాటేలో గెలుపొంది బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సునీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉదయ బంగారు పతకం సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాలలో అధ్యాపక బృందం ఉదయను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.తేజస్విని, ఫిజికల్ డైరెక్టర్ టి. చైతన్య, అధ్యాపకురాళ్లు ఎస్.వనజ,రిజ్వాన,ఎం.గీత,ఏ.ఉమాదేవి, జి.వరలక్ష్మి, కె.సీ. వందన, ఆర్.సుహాసిని, డాక్టర్ జి.నాగలత,డాక్టర్ ఎం.శోభారాణి పాల్గొన్నారు.

కుచనపల్లిలో డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామంలో డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మడప రాంరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు మడప జైపాల్ రెడ్డి మంగళవారం నిర్వహించారు. కేపీఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ప్రారంభించారు.గత 3 సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తూ యువతలో క్రీడ స్ఫూర్తి ని ప్రోత్సహిస్తున్న మడప రాంరెడ్డి ట్రస్ట్ ను మరియు కూచనపల్లి క్రికెట్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేడం లింగమూర్తి, కూచనపల్లి సర్పంచ్ కేసిరెడ్డి రామచంద్ర రెడ్డి, పందిళ్ళ సర్పంచ్ తోడేటి రమేష్ ,అకన్నపేట్ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి,పందిళ్ళ ఎంపీటీసీ బాణాల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాళం తీయరు..పరీక్షలు చెయ్యరు

- ఎవరి ప్రయోజనం కోసం ఈ పరీక్ష కేంద్రం
- జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని వేడుకోలు

నవతెలంగాణ -గజ్వేల్

భూసార పరీక్ష కేంద్రానికి ఎప్పుడు చూసినా తాళం దర్శనమిస్తోంది. తాళం తీసేది లేదు. పరీక్షలు చేసేది లేదు. ఎవరి ప్రయోజనం కోసం ఈ భవనాన్ని నిర్మించారని రైతులు ప్రశ్నిస్తున్నారు. గజ్వేల్లో భూసార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ తొలి ప్రభుత్వంలో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పునాది రాయివేశారు. భూసార కేంద్రం గజ్వేల్ లో ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం భావించిన అమలుకు నోచుకోలేదు. లక్షలు పెట్టి కాంట్రాక్టర్ ప్రయోజనం కోసం భవనాన్ని నిర్మించి తాళం వేసి పెట్టారు. ఎలాంటి సిబ్బందిని నియమించకుండా ఈ భవనాన్ని నిర్మించి ఏమి లాభమని ఎవరి ప్రయోజనం కోసం భవనాన్ని నిర్మించారు. అని ప్రశ్నిస్తున్నారు. ఏడాది క్రితం ఈ భవనాన్ని అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ప్రారంభించారు. గజ్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలో రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు అనుగుణంగా ఏ పంట వెయ్యాలనేది పరీక్షల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భూసార కేంద్రాన్ని గజ్వేల్ లో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పంట దిగుబడును గణనీయంగా పెరగటానికి సూచనలు సలహాలు అవసరం ఉన్నందున భూసార పరీక్షలు తప్పనిసరి మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో రూ 81.20 లక్షలు ఖర్చుపెట్టి నిర్మించారు. పెట్రోల్ 21న 2023లో దీని ప్రారంభించారు. దీంతో భూసార పరీక్షలు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి ఉందని రైతులు భావి స్తుండగానే రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. పరికరాలు, సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం సమకూర్చుందా లేదా అనేది రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతానికి సిద్దిపేట జిల్లాలో కేవలం ఒకే ఒక భూసార కేంద్రం ఉండడంతో ఇప్పడికి రైతులు రంతో పాటు ఖర్చుతో కూడుకున్న మట్టి తీసుకొని భూసార కేంద్రానికి వెళ్లే పరిస్థితి. రైతులు ఎవరూ భూసార పరీక్షలకు ముందుకు రావడం లేదు. భూసార పరీక్షలను చేరువ చేయాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా కనిపించడం లేదు. గజ్వేల్ కేంద్రంలోని సిబ్బందిని ఏర్పాటు చేసి రైతులకు ప్రయోజనం ఉండాలన్నారు. ఈ పరీక్ష కేంద్రానికి ఏ డి ఏ తో పాటు ఏవోలు ఏఈవోలు ల్యాబ్ అసిస్టెంట్లు అటెండర్లు అవసరం ఉంది పరీక్షల నిమిత్తం పరికరాలు కెమికల్స్ అవసరం ఉంటాయి కానీ వాటిని కేటగించకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేసిందని విమర్శలు రైతులు నుండి వస్తున్నాయి. భూసార పరీక్షా కేంద్రం లేకపోవడంతో రైతులు ఇష్టారాజంగా పంటలు సాగు చేసుకుంటున్నారు ఈ మేరకు ఎరువులను వాడుకోవాలని భూసార పరీక్షలు జరగకపోవడంలో ఎరువులు వాడకం అధికమవుతుంది. భూసార పరీక్షా కేంద్రం ఏర్పాటై పరీక్షలు నిర్వహించి భూమికి అనుగుణంగా పంటలను సాగు చేసుకుంటారు. అంతేకాకుండా వరుసగా ఒక మంటను.. వేస్తూ అనేక నష్టాలకు గురవుతున్నారు. సిద్దిపేట జిల్లాలో దాదాపుగా ఆరు లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగిస్తున్నారు.. నెల మట్టి రకం తెలియకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. రైతులపై ఆర్థిక పరమైన భారమౌతుంది. భూసార పరీక్షలు నిర్వహిస్తే పోషకాలు లోపాలను గుర్తించి అవసరమైన మేర ఎరువు వినియోగించే వీలుంటుంది. ఇటీవల రాష్ట్రంలో పదేళ్ల పాటు



అధికారంలో ఉన్న బీటర్ఎ ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రిగా మారిపోయారు.నిర్మించిన భూసార పరీక్షా కేంద్రా కావాల్సీయ సిబ్బంది. పరికరాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందించాలని రైతులు కోరుతున్నారు. గజ్వేల్ లో ఉన్న భూసార పరీక్ష కేంద్రంలో ఇప్పటివరకు పరీక్షలు నిర్వహించలేదు. భూసార పరీక్ష కేంద్రానికి తాళం దర్శనమిస్తుంది. రైతులు ఒచ్చుకుంటూ వెళ్తున్నారు. పక్కకున్న మార్కెట్ అధికారులను ప్రశ్నించగా అది వ్యవసాయ శాఖ పరిధిలో ఉంటుందని సమాధానం ఇస్తున్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుణ్యం కట్టుకోవానీ కేంద్రాని సిబ్బందిని కేటాయించాలి. గజ్వేల్ లో భూసార పరీక్ష కేంద్రానికి అధికార సిబ్బందిని కేటయించి పరీక్షలు ప్రారంభించేలా చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామం లో బడి బయట పిల్లల సర్వేలో భాగంగా గ్రామంలోని ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందని స్థానిక ఎంఈఓ బండి నరసవ్వ అన్నారు. ప్రభుత్వం ఉచితంగా విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ప్రతి పేద విద్యార్థికి అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న సిఆర్పి రాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్ సేవలు అభినందనీయం

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆధునిక భారతదేశ తొలి టీచర్ సావిత్రీబాయి పూలేతో కలిసి ఉపాధ్యాయురాలిగా, ఉద్యమాలు, సంస్కరణల్లో పాటు పడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ మహిళల కోసం ఫాతిమా షేక్ ఎంతో కృషి చేశారని, ఆమె సేవలు అభినందనీయమని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. మంగళవారం అనంతరావు పల్లిలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాతిమా షేక్ దేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలయ్యారని తెలిపారు. కార్యక్రమం లో సుదాకర్, నర్సింలు, సూదర్శన్, రవి, నర్సవ్వ, యాదవ్వ, బాలవ్వ పాల్గొన్నారు.

సీఎస్‌సీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు



నవ తెలంగాణ-మిరు దొడ్డి

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎస్‌సీ హెల్త్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమని లింగుపల్లి సర్పంచ్ బాల్ నర్సింలు, సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి, మల్లుపల్లి గ్రామాలలో సీఎస్‌సీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ క్యాంపులో స్థానిక సర్పంచ్ బాల్ నర్సింలు వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఉచితంగా సిఎస్సి ఆసుపత్రి వైద్య సిబ్బంది మందులను పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి వైద్యులు నవీన్, బాబు, సోనీ, లక్ష్మణ్ వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -గజ్వేల్

ప్రోగ్రెసివ్ రికగ్నైసేడ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తిగుల్ల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో మచ్చేందర్ మండల విద్యాధికారిణి కే. సునీత మండల నోడల్ ఆఫీసర్ వై కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ. సుగుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి రామకృష్ణారెడ్డి , పి శివ శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేది పిఆర్టియు సంఘం అని, కోర్టు కేసు వల్ల ఆగిపోయిన బదిలీలు పదోన్నతులను పూర్తి చేయడంతో పాటు బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉన్నతి తొలిమెట్టు కార్యక్రమాలతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నందువల్ల వాటిని పునరాలోచించే విధంగా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు చరణ్ రాష్ట్ర కార్యదర్శి పోచయ్య గౌడ్,ఎన్. భాస్కర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ మండల కార్యదర్శి వై నాగరాజు



సీనియర్ నాయకులు సంఘ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జికి అభినందనలు



నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల నూతన ఇంచార్జిగా నియమితులై మొదటిసారిగా హైదరాబాద్ వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షిని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సత్తుగారి రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ఎన్నికల బరిలో నిలిస్తే విశ్వసించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆదరించి ఓటు వేయడం జరిగిందని, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం జరిగిందన్నారు. వారికి రాయపోల్ మండలం కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయడం జరుగుతుందన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) సిద్దిపేట జిల్లా క్యాలెండర్‌ను దుద్దెడ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం. లక్ష్మి టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరితో కలిసి మంగళవారం దుద్దెడ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.యాదగిరి, టివి రాధాకృష్ణ, యస్.ఉమరాణి, ఎం.కిరణ్మయి, జి.రజనీ, ఎన్.అరుణ, ఎం.భారతి, శ్రీదేవి, ఆర్.ఉమారాణి,కె.హైమవతి, ఎస్.మాధవి, ఎం.జానకి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవతో సంతృప్తి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని గురప్ప గారి శేష్ కుమార్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు సిరిసాపలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి విద్యార్థులకు ఏది అవసరమైన ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. సేవ చేయడం పట్ల ఎంతో సంతృప్తిగా ఉంటుందని ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేఖ, వార్డు మెంబర్ నిరుటి రాజు గున్నమ్మగారి ప్రసాద్ మధు నిఖిల్ నవీన్ శ్రీనివాస్ సత్తయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ రమాదేవి, షబానా, షఫియా తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ పాఠశాలను మండలానికి తరలించాలి



నవతెలంగాణ-బెజ్జంకి

మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హుస్నాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్నారని, బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులు అందుబాటులో ఉన్నాయని, ఈ ఏడాది ప్రాంభమయ్యే సమయానికి యథావిధిగా మండలానికి తరలించాలని జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ కనగండ్ల కవిత మంగళవారం గళమెత్తారు. దాచారం గ్రామ శివారులోని 124 సర్వే నంబర్ యందు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల సంస్థ రైతుల నుండి సేకరించిన భూములకు, తోటపల్లి ఆన్ లైన్ రిజర్వాయర్ యందు ముంపునకు గురైన లద్దబండ, దాచారం గ్రామ బాధితులకు పరిహారం అందించాలని అధికారులను కోరారు.సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించి పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపినట్లు జెడ్పీటీసీ కవిత తెలిపారు.

ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల 11వ వార్డులో అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ తెలిపారు. మంగళవారం సతీ సమేతంగా వారు 11 వ వార్డ్ లో హైందవ సనాతన ధర్మాన్ని ఆచరిస్తు ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటింటికీ అక్షింతలు,కాషాయ జెండా పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో గత వారం రోజులుగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి వార్డులో కౌన్సిల్ సభ్యులతోపాటు వార్డు ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. ఈనెల 22న అయోధ్యలో జరిగే రాముని ప్రతిష్ఠత దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటిలో 5 దీపాలు వెలిగించేందుకు అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఆరోజు గజ్వేల్ దీపావళిగా మారిపోతుందని వారు అన్నారు. మరో దీపావళి పండుగను నిర్వహించబోతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు, గుల్లపల్లి కుమార్,బాలకుమార్ సుంకరి,మహేష్ గౌడ్,బైరి రవి, వీరమల్లు రవి, రవి చారి,కాశమైన స్వామిసంగని సంతోష్, చిన్న ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న బొల్లి యాదగిరి తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. సీఈఆర్ఐ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోను గుర్తించి బాధితునికి అందించినట్లు మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్ ఫోన్ ఎవరు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం



నవతెలంగాణ-కొండపాక

బిల్కిస్ భాను కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలనాత్మక తీర్పుతో ఇండియాలో ఉన్న సామాన్య ప్రజలకు న్యాయస్థానాల మీద గౌరవం పెరిగిందని, న్యాయం గెలుస్తుందని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకి చంద్రభాను పేర్కొన్నారు. మంగళవారం దుద్దెడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో 2002లో జరిగిన గోద్రా రైలు దహన కాండ అనంతరం జరిగిన మత ఘర్షణలు చెలరేగడం తెలిసిందే. ఇన్ని రోజులుగా పోరాటం చేస్తున్న బిల్కిస్ న్యాయమైన వాదనలను పరిగణలోకి తీసుకొని ఇట్టి రేమిషన్ కొట్టివేస్తూ తాజాగా తీర్పు వెలువడిందన్నారు. బానో అవిశ్రాంత పోరాటం ఫలించిందని. అన్యాయంపై అహంకారంపై ఆమె విజయం సాధించిందని, పీడితులకు తాడితులకు రాజ్యాంగం కల్పించిన చట్టాల ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

రెండు ఎంపీ స్థానాల గెలుపే లక్ష్యం

- ఉమ్మడి మెదక్ జిల్లా రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ



ఇన్చార్జిలతో మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు ఎంపి స్థానాలు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. నాయకులు కలిసి కట్టుగా పని చేయాలని సీఎం సూచించారని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గల ఎమ్మెల్యేలు, నియో జకవర్గ ఇంచార్జి లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా బాధ్యత తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి లబ్దదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోలో వనభోజనాలు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు వన బోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డిపో మేనేజర్ బి సురేఖ తెలిపారు. మంగళవారం డిపోలో డ్రైవర్స్, కండక్టర్, కార్మికులకు వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. మెదక్ రీజియన్ ఆఫీసర్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మెదక్ డిపో రీజియన్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా నడుస్తోందన్నారు. మానసిక ఉల్లాసం పెంపొందిచేందుకే తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోలో వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కండక్టర్ డ్రైవర్ కార్మికులకు భోజనాల అనంతరం క్రికెట్ , క్యారం, చెస్, తదితర క్రీడలు నిర్వహించడం జరుగిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ బి. సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి కార్యక్రమం చేపట్టిన తర్వాత ఆర్టీసీకి ప్రజాదారణ పొందుతుందన్నారు. ఆర్టీసీ కండక్టర్స్, డ్రైవర్లను ఇబ్బంది పెట్టకుండా వారితో ప్రజలు కలుపుకుపోవాలన్నారు. మానసిక ఒత్తిడి లోనవ్వకుండా ప్రజలు ఆదరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది కనక లక్ష్మిజమీల్,పాల్, సందీప్, డ్రైవర్లు, కండక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఓరుగంటి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంగళవారం రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఓరుగంటి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రితో భేటి అయి ఆహార భద్రత మండలి విధివిధానాలపై చర్చించినట్టు ఓరుగంటి ఆనంద్ తెలిపారు.

సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ తొగుట

గత ప్రభుత్వంలో సర్పంచ్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చందాపూర్ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరమ్ ఉప అధ్యక్షుడు బొడ్డు నర్సింలు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 22 రోజుల తరువాత సర్పంచ్ ల పదవి కాలం ముగియనున్న సందర్భంగా సెక్రటేరియట్‌లో మంగళవారం కోదండరామ్ ను కలిసి సర్పంచ్ ల గురించి వివరించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వంలో సర్పం చులు పదవి వచ్చిన తర్వాత ఎలాంటి చెక్ పవర్ లేక అనేక సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు.కరోనా సమయంలో రెండు సంవత్సరాలు అనేక రకాలు గా కష్టపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2022 నుండి గ్రామపంచా యతీలకు నిధులను మంజూరు చేయలేదని ఈ విషయంలో చాలామంది సర్పంచులు పనులు చేసి తమ సొంత ఆస్తులను అమ్మి గ్రామ పంచా యతీలకు ఖర్చు చేశారని అన్నారు.మరి కొద్ది మంది సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ఈ విషయంపై కోదండరామ్ సానుకూలంగా స్పందించి రేపు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారని తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రతి సర్పంచ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కోదండరాం ఆధ్వర్యం లో సీఎం కలిసేందుకు రావాలని కోరారు. సర్పంచ్ పదవీకాలం పొడిగించాలని సీఎం కు వినతిపత్రం అందించేందుకు అందరు కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగేవరకు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన కాకుండా మన సర్పంచ్ లా పదవి కాలం పొడిగించాలని కోరుడమని ఈ విష యం పై సర్పంచ్‌లు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ కుమార్, జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూచం గారి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ నిధులు విడుదల కాకపోవడంతో ప్రిన్సిపల్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , ప్రతి ఏటా క్రమం తప్పకుండా సకాలంలో నిర్వహణ నిధులు విడుదల అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ అసోసియేషన్ బాధ్యులు వెంకటేశం, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ తో పాటు జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

మంత్రి బాధ్యతలేని మాటలేల

- తప్పుడు నిందలతో కాంగ్రెస్ రాజకీయ పబ్బం
- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ.. బాధ్యత లేని మాటలు చేయడమేంటని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ బోయినపల్లి సరితరావు అనే యువతికి జెన్‌కోలో ఏఈ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఉద్యోగం ఇప్పించారని తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. బోయినపల్లి వినోద్ కుమార్ అన్న లేదని ఇక అన్న కూతురు ఎక్కడ నుంచి వస్తుందని, బోయినపల్లి అనే ఇంటి పేరు ఉంటే బంధువు అయినట్టేనా అని ప్రశ్నించారు. వినోద్ కుమార్ అసలు అన్న లేరని విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. తప్పుడు నిందలతో కాంగ్రెస్ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. అబద్దాలు ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిచినట్టు కాదని, మంత్రి హోదాలో ఉన్న పొన్నం ప్రభాకర్ అసలు నిజమేంటో తెలుసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకి కేటాయించిన నిధులన్నీ రద్దు కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశ్యంతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కడిగిన ముత్యంలాంటి వ్యక్తి అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంకా ఎమ్మెల్యే ఎన్నికల్లోనే ఉన్నట్లు మాట్లాడుతున్నారని, మంత్రి అనే బాధ్యత లేకుండా మాట్లాడటం భావ్యం కాదన్నారు. పొన్నం ప్రభాకర్ మీరు మరో సారి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తాము కూడా మాటకు మాట సమాధానం చెప్పే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు.

సేవ చేయడంతో సంతృప్తి

నవతెలంగాణ-మిరుదొడ్డి



సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని గురప్ప గారి శేష్ కుమార్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో కు విద్యార్థులకు సిరిసాపలను అంగన్వాడి కేంద్రాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి విద్యార్థులకు ఏది అవసరమైన ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. సేవ చేయడం పట్ల ఎంతో సంతృప్తిగా ఉంటుందని ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేఖ, వార్డు మెంబర్ నిరుటి రాజు గున్నమ్మగారి ప్రసాద్ మధు నిఖిల్ నవీన్ శ్రీనివాస్ సత్తయ్య, అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ రమాదేవి, షబానా, షఫియా పాల్గొన్నారు.

13 వరకు సిద్దిపేట ముర్షిద్ గడ్డ దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట

మత సామరస్యానికి ప్రతీకగా సిద్దిపేటలోని ముర్షిద్ గడ్డ దర్గా విరాజిల్లుతుందని ఆశ్రమ పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీం షరీఫ్ చిష్తి అన్నారు. సిద్దిపేటలోని దర్గాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉర్సె షరీఫ్ ఉత్సవాల కరపత్రం, క్యాలెండర్లు ఆశ్రమ పీఠాధిపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుండి 13వరకు మూడు రోజుల పాటు ఉర్సె ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 గంధారాదన, జ్ఞానమృత ఖవ్వాలి, 12న దీపాలంకరణోత్సవం, 13న పవిత్ర ఖురాన్పఠనం, వేదాంత హరతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉర్సె ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,కర్ణాటక, మహారాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. ఉర్సె ఉత్సవాలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జానశీన్ సాబెర్ షరీఫ్ చిష్తి, ట్రస్ట్ సభ్యులు ఖాజా ఫైజుద్దీన్ చిష్తి, అఫ్జలుద్దీన్ చిష్తి , ప్రభు చిష్తి, నాయబ్ రెడ్డి చిష్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ శ్రీనివాసు మరణం సంఘానికి తీరనిలోటు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు శ్రీరామ శ్రీనివాసు ఉదయం గుండెపోటుతో మరణించడం తీరనిలోటని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కే టి రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేశం అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడలో ఆయన ఇంటికి వెళ్లి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసినట్లు మల్లేశం తెలిపారు. రామ శ్రీనివాస్ మొక్క రామ ఫౌండేషన్ పేరుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి లు మాట్లాడుతూ శ్రీనివాస్ లు చనిపోవడం పద్మశాలీలకు తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఎంజెఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా గుర్జకుంట రామస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట

మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా అధ్యక్షులుగా గుర్జకుంట రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కనకయ్యను ఎన్నుకున్నట్టు ఎంజెఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా కోర్డినేటర్ డి అశోక్ తెలిపారు. ఎం జె ఎఫ్ నూతన జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, అశోక్ లు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎం జె ఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగిందని, వారి సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా నూతన అధ్యక్షులుగా గురజకుంట రామస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య ఉపాధ్యక్షులుగా రాజు, శివ దాసు, కోశాధికారిగా మస్కూరి స్వామి, సహాయ కార్యదర్శులు మస్కూరి జహంగీర్ రాజు, ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎంజెఎఫ్ పనిచేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి మాట్లాడుతూ మాదిగ జర్నలిస్ట్ పోరం జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, రాష్ట్ర కార్యదర్శి రవీందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా కో ఆర్డనేటర్ డి అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్యామ్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టు సమస్యలపై నిరంతరం కష్టపడతానన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

మంగోల్ గ్రామంలో వైద్య శిబిరం

నవతెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామంలో మంగళ వారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్, కుకునూరు పల్లి పిహెచ్ సి వైద్యాధికారి బల్బీర్ సింగ్, ఎం ఎల్ హెచ్ పి ఉదయ్ కిరణ్, ఏఎన్ఎం విజయలక్ష్మి నాగలక్ష్మి, పద్మ అంగన్ వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిట్టలగూడెంవాసులకు ఇంటింటికి తాగునీరు అందించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

మిషన్ భగీరథ అధికారులు మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మించిన భగీరథ నీరు సరఫరా చేయడంలో విఫలం కావడంతో పిట్టలగూడెం వాసులకు తాగునీరు అందించేందుకు సర్పంచ్ చొరవ తీసుకున్నారు. పిట్టలగూడెంవాసులకు తాగునీరు అందించారు. మండలంలోని ధర్మారం గ్రామ శివారు పిట్టలగూడెంలో మిషన్ భగీరథ అధికారులు తాగునీరు సరఫరా చేసేందుకు ట్యాంక్ నిర్మించి ఇంటింటికి నల్లా కలెక్షన్ ఇచ్చినా తాగునీరు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. దీంతో పిట్టలగూడెం వాసులు సర్పంచ్ కు మొరపెట్టుకోవడంతో పిట్టలగూడెం వాసుల దాహార్తి తీర్చేందుకు సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి, గ్రామపం చాయతీ బోర్ నుండి తాగునీరు కోసం ప్రత్యేక పైప్లైన్ వేసి ఇంటింటికి తాగునీరు అందించారు. దీంతో సర్పంచ్ కు పిట్టల గూడెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు

మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-మద్దూరు



మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యను అభ్యసించి సాఫ్ట్వేర్ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థి బత్తిని దిలీప్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గుమ్మడి రాజు వెంకన్న అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యను అభ్యసించి సాఫ్ట్వేర్ కంపెనీలో 20 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగం పొందడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.